POSTAL REG NO GDP-38/2017-2019

بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ    نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ    وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

సంపాదకులు:
సయ్యద్ రసూల్
నియాజ్
ఉపసంపాదకులు:
ముహమ్మద్
అక్బర్

# బదర్

తెలుగు వార పత్రిక

The Weekly BADAR Qadian Telugu

సంపుటి 2
సంచిక 30
వార్షిక చందా 300/-రూ॥

www.akhbarbadrqadian.in

27 జులై 2017, 02 జుల్ ఖాయిదా 1438 హి.ఖ, 27 వఫా 1396, హి.శ,

## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగానే యున్నారు.

**(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ ఆయురారోగ్యము, ఉన్నత ఆశయాల సాధన, ప్రత్యేక రక్షణ కొరకు దుఆలు కొనసాగించగలరు. అల్లాహ్ తాలా అనుక్షణం హుజూర్ ను రక్షించుచూ సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్)*

**ఓ మహిళలరా! మీ భర్తలు రెండవ వివాహం చేసుకొన దలచినచో మీ భర్తల గూర్చి దేవుని వద్ద పిర్యాదులు చేయకుండా మీరు కేవలం అల్లాహ్‌తో ఈ కష్ట కాలంలో, ఈ పరీక్ష సమయంలో మిమ్ము రక్షించమని వేడుకొనుము. రెండు వివాహాములు చేసుకొని ఇరువురితో సమానంగా వ్యవహరించని భర్త దుర్మార్గుడగును, తప్పక ప్రశ్నించబడును. కాని మీరు దేవుని పట్ల అవిధేయత చూపుతూ దేవుని ప్రకోపానికి గురి కాకుము.**

**ప్రవచనములు: హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం**

నేటి కాలంలో మన మహిళలు కొన్ని ప్రత్యేక దురాచారములకు అలవాటు పడినారు. వారు బహుభార్యత్వమును ఎంతో హేయమైన చర్యగా భావిస్తుంటారు. ఒక విధముగా చూసినచో వారికి ఈ విషయంపై ఎలాంటి విశ్వాసం లేదని అర్ధమవుతుంది. దేవుని గ్రంథము అన్ని సమస్యలకు తగు పరిష్కారమును చూపుతుందనే విషయమును వారు గ్రహించడం లేదు.ఒకవేళ ఇస్లాంలో బహుభార్యత్వంనకు అనుమతి లేనిచో పురుషులు రెండవ వివాహం చేసుకోవలసిన పరిస్థితులు ఏర్పడినప్పుడు వారికి ఏ విధముగా మార్గదర్శనం చేయవలసి యుండునో ధర్మ శాస్త్రములో లభించేది కాదు. ఉదా॥ ఒకవేళ ఒకరి భార్యకు మతిస్థిమితం తప్పినచో, లేదా శాశ్వత అనారోగ్యమునకు గురైనప్పుడు, లేదా ఏదేని దయనీయ స్థితి ఏర్పడి నిష్ప్రయోజకురాలిగా మారినప్పుడు, పురుషుడు ఒంటరిగా జీవనం కొనసాగించలేని స్థితిలో ఉన్నప్పుడు అతనికి రెండవ వివాహం చేసుకొనుటకు అనుమతి ఇవ్వనిచో అతని శక్తులపై దౌర్జ్యనం చేసినట్లగును. వాస్తవానికి ఈ విషయాలను దృష్టి యందుంచుకొని దేవుని గ్రంథము పురుషులకు రెండవ వివాహం చేసుకొనుటకు తగిన అనుమతి నిచ్చినది. ఇలాంటి అనివార్య కారణాలను దృష్టి యందుంచుకొని మహిళలకు కూడ మరల వివాహం చేసుకొనుటకు సౌకర్యమును కల్పించినది. అనగా తన భర్త పనికిరాని వాడిగా మారినప్పుడు అధికారి ముందు తలాక్‌కు సరితూగు నటువంటి ఖులహ్‌ను తీసుకోవలెను. దేవుని గ్రంథము మందుల దుకాణం వంటిది. ఒకవేళ అన్ని రకాల జబ్బులకు తగిన మందులు లేనిచో ఆ మందుల దుకాణం ఎలా కొనసాగును. కొన్ని సందర్భాలలో పురుషులు రెండవ వివాహం చేసుకొను క్లిష్ట పరిస్థితులు ఏర్పడడం నిజము కాదా? ఒక్కసారి ఆలోచించుము. అన్ని రకాల సమస్యలకు పరిష్కారం లభించని ధర్మ శాస్త్రము ఉండి ఏం ప్రయోజనం?. చూడండి విడాకులు పొందుటకు బైబిల్ కేవలం వ్యభిచారమునే కారణముగా సూచించింది. భార్య, భర్తల మధ్య ప్రాణహానిని తలపెట్టు ఇతర కారణాలను గూర్చి ఏ మాత్రం పట్టించుకోలేదు. అందుకే క్రైస్తవులు ఈ లోటును భరించలేక పోయిరి. చివరికి అమెరిక వంటి దేశము కూడ విడాకులు తీసుకొనుటకు కావలసిన చట్టంను రూపొందించినది. ఆ చట్టం ముందు బైబిల్‌కు ఏం ప్రాధాన్యత దక్కినదో ఒక్కసారి ఆలోచించండి. కావున ఓ మహిళలారా! మీకు లభించిన గ్రంథము పట్ల విచారము వ్యక్తపర్చకుము. ఎందుకనగా అది బైబిల్ వలే మానవుని ద్వారా మార్పులను కోరుకోవడం లేదు. ఆ గ్రంథములో పురుషుల హక్కులను కాపాడిన విధముగానే మహిళల హక్కులను కూడ కాపాడడం జరిగినది. ఒకవేళ ఏ మహిళకైన తన భర్త తీసుకున్న బహు భార్యత్వపు నిర్ణయముపై అసంతృప్తి కల్గినచో వారు సంబంధిత అధికారుల సహాయంతో ఖులాహ్ తీసుకోవచ్చును. తన సమాజంపై వచ్చే రకారకాల సమస్యలకు తగిన పరిష్కారమును తన గ్రంథములో పేర్కొనుట అల్లాహ్ విధి. తద్వారా ధర్మ శాస్త్రము లోపరహితముగా యుండును. కావున ఓ మహిళలరా! మీ భర్తలు రెండవ వివాహం చేసుకొన దలచినచో మీ భర్తల గూర్చి దేవుని వద్ద పిర్యాదులు చేయకుండా మీరు కేవలం అల్లాహ్‌తో ఈ కష్ట కాలంలో, ఈ పరీక్ష సమయంలో మిమ్ము రక్షించమని వేడుకొనుము. రెండు వివాహములు చేసుకొని ఇరువురితో సమానంగా వ్యవహరించని భర్త దుర్మార్గుడగును, తప్పక ప్రశ్నించబడును. కాని మీరు దేవుని పట్ల అవిధేయత చూపుతూ దేవుని ప్రకోపానికి గురి కాకుము. ప్రతి ఒక్కరు తాము చేయు పనిని గూర్చి సమాధానం ఇవ్వలసి యుండును. ఒకవేళ మీరు దేవుని దృష్టిలో పుణ్యాత్మురాలుగా నిలిచినచో మీ భర్తలు కూడ పుణ్యత్ములుగానే తీర్చబడుదురు. కొన్ని కారణాల వలన షరియ్యత్ ధర్మ శాస్త్రము పురుషులకు రెండవ వివాహం చేసుకొనుటకు అనుమతి నిచ్చినను మీ కోసం దేవుని శాషనపు ద్వారములు తెరిచే యున్నాయి. ఒకవేళ ధర్మశాస్త్ర చట్టము మీకు నచ్చనిచో మీరు దుఆల ద్వారా దేవుని శాషనముల నుండి ప్రయోజనము పొందుము. ఎందుకనగా దేవుని శాషనము ధర్మ శాషనము పై ఆధిక్యత కల్గి యుండును. కావున నిష్టాపరతను పాటించుము. ప్రపంచము, దాని రంగులు, హంగులపై ప్రేమను పెంచుకొనకుము. జాతి అహంకారమును ప్రదర్శించకుము. ఒక స్త్రీ మరొక స్త్రీని వ్యంగము, హేళన చేయకుము. మీ భర్తల శక్తికి మించిన కోరికలను కోరకుము. మీరు పుణ్యాత్మురాలిగా, పవిత్రురాలిగా సమాధి గావింపబడుటకు ప్రయత్నించుకొనుము. నమాజ్, జకాత్ వంటి దేవుని విధుల నిర్వాహణలో అలసత్వం వహించకుము. మనస్ఫూర్తిగా మీ భర్తల పట్ల వినయ, విధేయతలను ప్రదర్శించుము. వారి గౌరవం అధికముగా మీ చేతిలోనే యున్నది. కావున మీరు దేవుని దృష్టిలో నీతి మంతురాలిగా, సంతృప్తి చెందిన వారిగా గుర్తింపబడునట్లు మీ బాధ్యతలను నెరవేర్చుము. హద్దులు మీరి ప్రవర్తించకుము, మీ భర్తల సంపాధనను అనవసరపు వస్తువుల కోసం ఖర్చు చేయకుము, మోసము చేయకుము. దొంగతనం చేయకుము, చాడీలు చెప్పకుము, ఒక మహిళ మరొక మహిళపైగాని, లేదా ఎవరైన పురుషునిపై గాని నిందలు వేయకూడదు.

మన జమాఅత్ సభ్యులందరు దైవభీతిలో వృద్ధి చెందాలనే ఉద్దేశముతోనే నేను ఇక్కడ ఈ హితోపదేశములు చేసాను. తద్వారా ఈ భూమండలంపై ఉగ్ర రూపం దాల్చిన దేవుని ఆక్రోశం నుండి వారు దూరముండెదరు. అంతేగాకా ఈ ప్లేగ్ వ్యాది వ్యాపిస్తున్న రోజులలో వారు సురక్షితముగా కాపాడబడుదురు. భక్తితో కూడిన నిష్టాపరత దేవున్ని సంతృప్తి పర్చును. అప్పుడు దేవుడు సాధారణముగా కాకుండా తన సంకేతముల అధారముగా నిష్టాపరున్ని అన్ని రకాల కష్టాల నుండి కాపాడును. ప్రతి దుష్టుడు, భ్రష్టుడు నిష్టాపరుడనని ప్రకటించుకొనును, కాని అసలైన నిష్టాపరుడు దేవుని సంకేతముల ద్వారా నిరూపించబడును. ప్రతి ఒక్కరు నేను దేవున్ని ప్రేమిస్తున్నానని చెప్పుకోవచ్చును, కాని దేవున్ని ప్రేమించువారి ప్రేమకు కూడ ఆకాశం నుండి సాక్ష్యం లభించును. ప్రతి ఒక్కరు తన ధర్మమే సత్యమైనదని గొప్పలు చెప్పుకొందురు, కాని ఈ భూమండలపు జీవితంలోనే తోజస్సును పొందిన వ్యక్తి ధర్మమే స్వచ్ఛమైన ధర్మము. ప్రతి ఒక్కరు తమకే మోక్షము లభించునని భ్రమపడుదురు, కాని ఈ ప్రపంచములోనే మోక్షపు వెలుగులను చూసిన వారే అసలైన మోక్షపరులు. అందుకే మీరు దేవుని ప్రీతిని పొందు వారులు కమ్ము. ఫలితముగా మీరు అన్ని రకాల ఆపదల నుండి రక్షించబడుదురు. పరిపూర్ణ విశ్వాసం గలవారు తప్పకుండా ప్లేగ్ వ్యాది నుండి కాపాడబడుదురు. ఎందుకనగా వారు దేవుని ఆశ్రయంలో ఉన్నారు. అందుకే మీరు పరిపూర్ణ విశ్వాసులు కమ్ము. ప్లేగ్ వ్యాదిని గూర్చి దేవుడు తెల్పిన విషయాన్ని మీరు ఆలకించారు. అదొక భయంకరమైన నరకం. కావున దాని నుండి మీరు మిమ్ములను రక్షించుకొనుము.

(కిస్తియే నూహ్, రుహాని ఖజయిాన్ సంపుటి 19, పుట 80-84)

జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోప్రైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

**సంపాదకీయం:-** (మూడవ భాగం)

## ఒకే వేదికపై మూడు తలాక్‌ల ధార్మిక వాస్తవికత మరియు మహిళల హక్కులు.

హన్ఫీలు హజ్రత్ ఉమర్ (ర) చేసిన తీర్మాణమును తమ అభిమతమునకు ఆధారముగా చూపుదురు. ఆ తీర్మాణమేమనగా ఒక సందర్భములో వారిట్లు తెల్పిరి: ఒకవేళ ఏవరైన ఒకే వేదికపై మూడు తలాక్‌లను ఇచ్చినచో మేము దానిని ఒకటి గాకా మూడింటిగా భావించెదము. ఈ తీర్మాణంలో గల ఆంతర్యమేమనగా పవిత్ర ఖుర్‌ఆన్ మరియు అహదీసు బోధనలకు భిన్నముగా ఒకే వేదికపై మూడు తలాక్‌లు ఇచ్చు ఆచారము విశృతమైన కాలంలో, ఇస్లాం ధర్మ శాస్త్రము అపహాస్యమునకు గురి కాకుండా ఉండుటకు, సహభాలతో (అనుచర వర్గంతో) సంప్రదింపులు జరిపిన తరువాత వారిని శిక్షించు ఉద్దేశంతో ఒకే వేదికపై ఇచ్చు మూడు తలాక్‌లను ఇకపై మూడు తలాక్‌లుగానే భావించాలని, తలాక్ ఇచ్చిన వ్యక్తికి తలాక్ రద్దు చేసుకొనే అవకాశం కల్పించకూడదని, ఇకపై అట్టి తలాక్‌ను తలాక్-ఏ- బత్తగా ( మరల ఆ వ్యక్తితో వివాహం చేసుకునే అవకాశం లేకుండా ఇచ్చే విడాకులు) గుర్తించాలని ఆదేశము జారి చేసిరి. వాస్తవానికి హజ్రత్ అబూబకర్ (ర) గారి పూర్తి ఖిలాఫత్ కాలంలో మరియు హజ్రత్ ఉమర్ (ర) ప్రారంభపు రెండు సంవత్సరముల వరకు ఏ వ్యక్తి అయినా తన భార్యకు ఒకే వేదికపై మూడు తలాక్‌లు ఇచ్చినను వాటిని ఒకే తలాక్‌గా భావించేవారు. ఆ వ్యక్తి మరల తలాక్‌ను రద్దు చేసుకునే అవకాశమును కల్పించేవారు. కాని పైన వివరించినట్లు ఒకే వేదికపై మూడు తలాక్‌లు ఇచ్చు ఆచారము పవిత్ర ఖుర్‌ఆన్ మరియు అహదీస్ బోధనలకు పూర్తి విరుద్ధం కావున, ఈ ఆచారమును అరికట్టుటకై హజ్రత్ ఉమర్ (ర) గారికి ఇలాంటి కఠినమైన నిర్ణయమును తీసుకోవలసి వచ్చినది. ఫలితముగా విడుకులిచ్చుటకు సిద్ధముగా ఉన్న వ్యక్తి ఒకటి పది సార్లు ఆలోచించి తగు నిర్ణయము తీసుకునే అవకాశం ఎర్పడును. అంతేగాకా ఈ నిర్ణయము వలన వివాహితల గౌరవం కూడ కాపాడబడినట్లగును. లేనిచో వారికి ఇష్టము వచ్చిన ప్రతిసారి విడాకులు ఇస్తున్నట్లు ప్రకటించడం, ఆ తరువాత ఆ ప్రకటనను రద్దు చేయడం ఒక ఆటగా మారినది, దీని వలన అట్టి వివాహితలను పలువురు పలు రకాలుగా హేళన చేసేవారు. కాని ఈ నిర్ణయముతో భార్య, భర్తల మధ్య శాశ్వత విడాకులు చెల్లుబాటు కావడం వలన అతడు తన తప్పును తెలుసుకొనినా తప్పును సరిదిద్దుకోని ధర్మ శాస్త్రముతో ఆటలు ఆడుకోకుండా ఇకపై సత్ప్రవర్తనతో వ్యవహరించునని ఆలోచించడమైనది. ఈ నిర్ణయమును గూర్చి సహీ ముస్లిం కితాబు త్తలాక్‌లో ఈ విధముగా గలదు:

అనువాదము: హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ అబ్బాస్ (ర) ఇలా ఉల్లేఖించిరి, రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కాలంలో, హజ్రత్ అబూబకర్ (ర) కాలంలో మరియు హజ్రత్ ఉమర్ (ర) ఖిలాఫత్ ప్రారంభపు రెండు సంవత్సరముల వరకు మూడు తలాక్‌లను ఒకే తలాక్‌గా భావించేవారు. హజ్రత్ ఉమర్ (ర) ఇలా ఉల్లేఖించిరి; ప్రజలు తలాక్ ఇచ్చు విషయంలో తొందర పడుచున్నారు. వాస్తవానికి వారికి ఈ విషయములో ఒక నిర్దేశిత సమయం కూడ గలదు. కావున ఇలాంటి తొందర పాటు గల వ్యక్తులకు గుణపాఠం నేర్పుటకై ఎందుకు మనము ఒకే వేదికపై ఇచ్చిన మూడు తలాక్‌లను మూడుగా భావించకూడదు. ఈ విధముగా వారు ఆ ఆదేశమును జారి చేసిరి.

హన్ఫీలు హజ్రత్ ఉమర్ (ర) గారి ఈ నిర్ణయాన్ని ఆచరిస్తూ ఒకే వేదికపై ఇచ్చిన మూడు తలాక్‌లను మూడుగా భావిస్తున్నారు. కాని విద్యావంతులందరు హజ్రత్ ఉమర్ (ర) గారి ఈ నిర్ణయము కేవలం వారికి గుణపాఠం నేర్పుటకని, అది తాత్కాలికమైనదని, శాశ్వతమైనది, ప్రళయ కాలము వరకు ఆచరణయోగ్యమైనది కేవలం పవిత్ర ఖుర్‌ఆన్ చూపిన మార్గమేనని భావిస్తున్నారు. అహ్మదియ్యా జమాఅత్ కూడ ఈ అభిమతమునే కల్గియున్నది. అందుకే ఫిక్‌హే అహ్మదియ్యా పర్సనల్ లా లో విషయము ఈ విధముగా వ్రాయబడి యున్నది.

“విశ్వాసభరితమైన ఉల్లేఖనంల ద్వారా నిరూపితమైన విషయమేమనగా, ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవక్తృత్వ సమయమంతయు మరియు హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ (ర) ఖిలాఫత్ కాలమంతయు అదే విధముగా హజ్రత్ ఉమర్ (ర) గారి ప్రారంభపు రెండు సంవత్సరముల కాలము వరకు ఒకే వేదికపై ఇచ్చిన మూడు తలాక్‌లను ఒకే తలాక్‌గా భావించడమైనది. కాని హజ్రత్ ఉమర్ (ర) ఇలా విచారమును వ్యక్తపరుస్తూ, ధర్మ శాస్త్రము కల్పించిన ఒక అవకాశమును కొందరు దుర్మార్గులు హేళన చేయుచుండిరి. కావున ఇలాంటి తొందర పాటు గల వ్యక్తులను బంధించి, ప్రజలను హెచ్చరించుటకై ఒకే వేదికపై వారు ఇచ్చిన మూడు తలాక్‌లను మూడుగానే భావించాలనే ఆదేశమును జారి చేయడమైనది. కావున హజ్రత్ ఉమర్ (ర) గారి ఈ ఆదేశము కేవలం తొందర పాటు గల వారిని శిక్షించడం కోసమే కావున ఈ ఆదేవము శాశ్వతమైనది కాదని నిర్ధారించడమైనది.”

(ఫిఖ్‌హే అహ్మదియ్యా పర్సనల్ లా పుట 80)

ఒక ముసల్మాను వ్యక్తికి ఇస్లాం ధర్మ శాస్త్రము మూడు సార్లు తలాక్ ఇచ్చు అవకాశంను కల్పించినది. కాని ఒకే వేదికపై మూడు తలాక్‌లు ఇచ్చుటకు అనుమతి ఇవ్వలేదు. కేవలం మూడు వివిధ సమయాలలో మూడు తలాక్‌లను ఇచ్చు హక్కును మాత్రం కల్పిస్తున్నది.

వాస్తవానికి మూడు వివిద కాలాలో మూడు తలాక్‌లను ఇచ్చు హక్కును కల్పించి వివాహ బంధం శాశ్వతముగా విడుపోకుండా పదే పదే ఆలోచించుకునే అవకాశంను కల్పించి ధర్మ శాస్త్రము పురుషునిపై ఎంతో ఉపకారం చేసినది. ఈ మూడు కాలాలలో పొరపాటున లేదా మూర్ఖత్వంలో వేసిన తప్పటడుగులను సరిదిద్దుకునే అవకాశంను కల్పించినది. తలాక్ ఇచ్చిన తరువాత తాను తెలుసుకున్న తప్పును పాశ్చాత్తపము చెందుతూ, బాధ పడుతు తనను తాను సంస్కరించుకునే ఒక అవకాశం లభించినచో భాగుంటుంది. అలా కానిచో తప్పును తెలుసుకున్న తరువాత సరిదిద్దుకునే అవకాశమును ధర్మ శాస్త్రము కల్పించలేదని ధర్మ శాస్త్రముపై నిందలు వేయుదురు. అలా అయినచో అట్టి ధర్మ శాస్త్రము సంపూర్ణమైన ధర్మ శాస్త్రముగా నిలువలేదు. కాని ఇక్కడ విచారించదగిన విషయము ఏమిటనగా, ధర్మ శాస్త్రము కల్పించిన ఈ అవకాశమును కొందరు స్వార్థ ఉలమాలు, మూర్ఖపు ప్రజానికము అపహాస్యము చేయడమే గాకా, కరుణతో కూడిన ఈ సౌలభ్యమును శాపముగా మార్చుతున్నారు.

ఇస్లాం ధర్మ శాస్త్రము ప్రకారము ని:ఖా (వివాహ బంధం) ఎంతో పవిత్రమైన ఒప్పంధం. ఇంతటి పవిత్రమైన ఈ బంధం కేవలం చిన్న చిన్న విషయాలకే, కొద్ది పాటి అలజడులకే తెంగింపులు చేసుకోవాలని ఇస్లాం ధర్మ శాస్త్రము కోరుకోవడం లేదు. కాని అతి క్లిష్టమైన సమయంలో భార్య, భర్తల మధ్య సయోధ్యత కుదరక వారి వైవాహిక జీవనం కొనసాగని పరిస్థితులలో ఒకరి వలన మరొకరి జీవితం పూర్తిగా నాశనం కాకుండ ఉండుటకు మాత్రమే తమ పవిత్ర మైన ఒప్పంధంను రద్దు చేసుకొనుటకు అవకాశమును కల్పించినది. ఆం హజ్రత్ సల్లల్లాము అలైహి వసల్లం విడాకుల పట్ల అయిష్టతను చూసేవారు. ఈ విషయమును గూర్చి ఇట్లు ఉపదేశించిరి. **అబ్ ఘుజుల్ హలాలి ఇలల్లాహి త్తలాక్.**

అనగా అనుమతించబడిన, చట్టబద్ధమైన విషయాలలో కూడ అల్లాహ్ తాలాకు అయిష్టత కల్గించు విషయం విడాకులు.

ఈ విషయంలో మరల తెల్పునదేమనగా, వివాహం వలన ఇస్లాం ధర్మ శాస్త్రము పురుషునికి మూడు సార్లు తలాక్ (విడాకులు) తెల్పుకునే అవకాశంను కల్పించినది. కాని ఆ మూడు అవకాశాలను ఒకే వేదికపై ఒకే సారి ఉపయోగించు కొనుటకు మాత్రం అనుమతి ఇవ్వలేదు. ఎప్పుడైనా ఒక ముసల్మాను వ్యక్తి తన భార్యకు తలాక్ (విడాకులు) ఇవ్వదలచినచో ముందుగా ఒకే తలాక్ ఇవ్వాలి, అది మాట పూర్వకమై లేదా వ్రాతపూర్వకమై యుండాలి. ఇద్దరు సాక్ష్యుల సమక్ష్యంలో ఆ సమాచారమును తన భార్యకు అందించాలి. ఆ సమాచారం అందిన రోజు నుండే తలాక్ యొక్క వ్యవధి ప్రారంభమగును. అనగా తలాక్ ప్రక్రియ ప్రారంభమగును. ఈ ప్రక్రియ ప్రారంభమైన నాటి నుండి పురుషునికి 90 రోజుల వ్యవధి ఉంటుంది. ఈ 90 రోజులలో అతడు తన మనస్సు మార్చుకొన్నచో తాను ఇచ్చిన తలాక్‌ను రద్దు చేసుకోవచ్చును. దీనినే ఫిఖ్‌హ (ధర్మ శాస్త్రము ) ప్రకారం తలాక్-ఏ- రజ్ఈ అందురు. తలాక్-ఏ-రజ్ఈ లో వ్యవధి కన్న ముందే ఇచ్చిన తలాక్‌ను రద్దు చేసుకున్నందున రద్దు చేసుకున్న రోజు నుండి మరల వైవాహిక జీవితం ప్రారంభించవచ్చును. కాని ఒకవేళ అతడు ఇచ్చిన తలాక్‌ను 90 రోజులలో రద్దు చేసుకోనట్లైతే అప్పుడు తలాక్ ప్రక్రియ పూర్తి అగును. దీనినే ఫిఖ్‌హ ప్రకారం తలాక్-ఏ- బాయిన్ అందురు. తలాక్-ఏ-బాయిన్‌లో సమయం మించి పోయినందున భర్తకు వ్యవధి దాటిన తరువాత రద్దు పర్చుకునే అవకాశం ఉండదు. కాని ఇరువురి మనస్పర్థాలు, భేదాభిప్రాయాలు దూరమై, తమ తప్పును తెలుసుకుని మరల తమ వైవాహిక జీవితం ప్రారంభించదలచినచో వారు మరల నూతనముగా నిఖాహ్ (వివాహం) చేసుకోవలసి యుండును. మరల హక్కు మెహర్ చెల్లించవలసి యుండును. పై రెండు తలాక్ విధానాలలో ఏ విధానం పూర్తి అయినను అనగా తలాక్ ఇచ్చిన పిదప వ్యవధిలో రద్దు చేసుకున్నను, రద్దు చేసుకోలేక పోయినను

(8 **పేజిలో చదువుము**)

# జుమా ప్రసంగము

పవిత్ర రమజాన్ మాసము వచ్చి, వేగముగా గడిచిపోయినది. నాతో భేటి అయిన వారు సుదీర్ఘ దినములైనను, వేడి ఎక్కువగా ఉన్నను, ఈ సారి ఉపవాసములు అంతగా తెలియలేదని మరియు వేడి అధికముగా యున్నను మాపై ఎలాంటి ప్రభావం పడలేదని నాతో అన్నారు. ఈ సారి ఉపవాసములు అసాధారణంగా సులభముగా గడిచిపోయాయని ఆనందపడడంతో సరిపోదు. ఒకవేళ సులభముగా గడిచినచో అది కూడ దేవుడు మనపై కురిపించిన అనుగ్రహమే. ఈ రోజులలో మనకు ఇంతగా సౌకర్యమును, సులభమును కల్గునట్లు చేసినది కూడ అల్లాహ్ తాలాయే. ఒకవేళ కొద్దిగా ఆకలి దప్పికలు వేసినచో అప్పుడప్పుడు కొద్ది కొద్దిగా ఆకలి, దప్పికలు వేసినవని తెల్పుకోకుండా ఈ శుభప్రదమైన అల్లాహు తాలా రోజులతో మనము ఏమి పొందినామని పరిశీలించుకోవలెను.

ప్రతి రమజాన్ మాసం ముగిసినప్పుడు అది ఆరాధనలలో, సత్కార్యములలో మనలను క్రొత్త క్రొత్త లక్ష్యములకు, శిఖరములను చేర్చునదై కావలెను. అప్పుడే మనము ఆరాధనలో, సత్కార్యములలో నూతనోన్నత శిఖరాలను స్థాపించు వారమగుదుము. సుస్థిరతతో ఆయా సత్కార్యములను ఆచరించాలని అల్లాహు తాలా మనతో ఆశిస్తున్నాడు. అల్లాహ్ తాలా **అఖిముస్సలాత** నమాజులను సలుపుము అని ఆదేశించెను. నమాజులను నిర్ణీత సమయములో ఉత్తమ రీతిలో సలుపుమని ఆజ్ఞాపించెను. అల్లాహ్ తాలా మరల **హాఫిజూ అల స్వలాతి వస్సలాతిల్ వుస్తా** ( బఖ్రా: 293) అని ఆదేశించెను.

నేడు రమజాన్ మాసపు చివరి జుమా. రమాజన్ చివరి జుమా అనే ఉద్దేశముతో దానికి ప్రాముఖ్యతనిస్తూ, ఎలాగైనా ఈ జుమఅ నమాజ్‌ను సల్పవలెనను ఆకాంక్షతో కొందరు, ఇక్కడి పెద్ద మస్జిద్‌నకు వచ్చి చదవవలెనని మరి కొందరు నేడు వచ్చియుండవచ్చును.

ప్రతి జుమా నమాజ్‌ను ప్రత్యేక ఏర్పాట్లతో సలుపవలెనని విశ్వాసమును ప్రకటించిన ప్రతి విశ్వాసిని ఆదేశించడమైనది. తమ వ్యాపారములు, తమ కార్యములను, తమ ఇతరత్రా పనులను విడిచిపెట్టుము. మీ వ్యాపారములను, మీ కార్య కలాపాలను, మీ ప్రాపంచిక ప్రయోజనాలను అన్నింటిని వీడి కేవలం జుమఅ నమాజ్ సల్పవలెనను ఆలోచనలోనే ఉండుము. మీకు తెలిసినచో ఇది మీకు మేలు కలిగించునని, ఇందులో శభము గలదని అల్లాహ్ తాలా తెలుపెను. దీనితో మీ వ్యాపారములలో శుభము కలుగును.

ప్రతి రోజు ఐదు పర్యాయములు నమాజ్ సల్పుచూ పెద్ద పెద్ద పాపముల నుండి తనను తాను కాపాడుకొంటు, ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తెల్పినట్లుగా జుమఅ సమయంలో ఒక క్షణం దుఆలను స్వీకరించు క్షణం వచ్చును, దాని నుండి ప్రయోజనం పొందుచూ తమ దుఆలను స్వీకరింప జేసుకొనుటకు నీ ముందు మోకరిల్లాడని విన్నవించుకొనును. ఆ తరువాత రమజాన్ మాసం కూడ దేవుని సన్నిదిలో ఓ అల్లాహ్ ! నీ ఈ దాసుడు రమజాన్ హక్కులను చెల్లించుతూ, పాపముల నుండి దూరముంటూ, సత్కార్యములు కొనసాగించుతూ రమజాన్ మాసంలో అడుగిడినాడు, కావున నీవు నీ కరుణా హస్తములో అతనిని క్షమించి, నరకపు అగ్ని జ్వాలల నుండి అతడికి విముక్తి కల్గించు ఈ దశముల నుండి అతనికి ప్రయోజనమును చేకూర్చుము.

మీ అంతర్గము, బహిర్గతము ఒకటి కానంత వరకు మీరు అతని సన్నిదిలో స్వీకరించబడరు, పెద్ద వారులుగా నిలుస్తూ చిన్నవారిపై ప్రేమను చూపుము, హేళన చేయకుము. జ్ఞానుడవై అజ్ఞానులకు బోధించుము, విజ్ఞానంను ప్రదర్శించకుము, వారిని అవమాన పర్చకుము. ధనవంతుడవై పేదవారికి చేయుతనివ్వు, వారిపై గర్వమును ప్రదర్శించకుము, వినాశనపు మార్గాల నుండి భయపడుము, దేవునికి భయపడుము, దైవభీతిని ఏర్పర్చుకొనుము, మానవులను పూజించకుము, నీ దేవుని వైపు నీ దృష్టిని మరల్చుము, ప్రపంచము నుండి మనస్సును మరలించుము, అతని కోసమే జీవించుము, అతని కోసమే అన్ని రకాల చెడులను, పాపములను అసహించుకొనుము, ఎందుకనగా అతడు పవిత్రుడు.

**సయ్యిద్నా అమీరుల్ మొమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్**
**క్రీ.శ. 23 జూన్ 2017 (09 ఎహసాన్ 1396 హి.ష) తేదీన బైతుల్ ఫుతుహ్, లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ
أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ - بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ
اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِيْنَ ـ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ ـ مٰلِكِ يَوْمِ الدِّيْنِ ـ
اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ ـ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ـ
صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ـ

పవిత్ర రమజాన్ మాసము వచ్చి, వేగముగా గడిచిపోయినది. నాతో భేటి అయిన వారు సుదీర్ఘ దినములైనను, వేడి ఎక్కువగా ఉన్నను, ఈ సారి ఉపవాసములు అంతగా తెలియలేదని మరియు వేడి అధికముగా యున్నను మాపై ఎలాంటి ప్రభావం పడలేదని నాతో అన్నారు. ఈ సారి ఉపవాసములు అసాధారణంగా సులభముగా గడిచిపోయాయని ఆనందపడడంతో సరిపోదు. ఒకవేళ సులభముగా గడిచినచో అది కూడ దేవుడు మనపై కురిపించిన అనుగ్రహమే. ఈ రోజులలో మనకు ఇంతగా సౌకర్యమును, సులభమును కల్గునట్లు చేసినది కూడ అల్లాహ్ తాలాయే. ఒకవేళ కొద్దిగా ఆకలి దప్పికలు వేసినచో అప్పుడప్పుడు కొద్ది కొద్దిగా ఆకలి, దప్పికలు వేసినవని తెల్పుకోకుండా ఈ శుభప్రదమైన అల్లాహు తాలా రోజులతో మనము ఏమి పొందినామని పరిశీలించుకోవలెను. రోజాలు సులువుగా గడిచినను, రోజాల ప్రభావం కనిపించినను వాటి వలన రోజాల లక్ష్యము పూర్తి కాదు. మనము ఏమి సాధించుకొన్నామని మనలను మనము ప్రశ్నించుకున్నప్పుడే ప్రయోజనము పొందువారమగుదుము.

అల్లాహు తాలా రమజాన్ నెలలో 7వ ఆకాశము నుండి క్రిందికి వచ్చును, తన దాసులకు దగ్గరిగా చేరి, వారి దు:ఆలను ఆలకించును. ఈ మాసములో ఉపవాసమున్న వారికి అల్లాహ్ తాలా తానే ఫలితమగును, ఈ మాసంలో అల్లాహు తాలా షైతాన్‌ను బంధించును. అటువంటి అల్లాహు తాలా శుభములను, అతని కరుణలతో లబ్దిపొందుటకు మనము ఏమి చేశాము?. ఎలాంటి వాగ్ధానాలు చేశాము?. అల్లాహు తాలా అదేశములను అనుసరిస్తూ, అతని బోధనల ప్రకారము నడుచుకొనుచు, గతంలో జరిగిన తప్పులను విడిచిపెట్టుటకు మనము ఎలాంటి ప్రతిజ్ఞలు చేశాము?. మనలో ఎంత వరకు మార్పులు చేసుకున్నాము. ఈ పరిశీలనయే మనలను దేవుని శాశ్వత అనుగ్రహములను పొందునట్లు చేయును, కావున ఈ అనుగ్రహముల కోసమైనను మనము మనలో శాశ్వతమైన మార్పును ఏర్పర్చుకోవలెను. అప్పుడే అల్లాహ్ తాలా అనుగ్రహములను ఎల్లప్పుడు పొందుటకు అర్హులను చేయును.

ఒకవేళ మనము రమజాన్ వలనే క్రమం తప్పకుండా నమాజులు సల్పినచో, ఆ తరువాత సోమరితనమును చూపదచినచో ఇది అల్లాహు తాలా ఆదేశములను పాటించినట్లు అనబడదు. ఒకవేళ మనము రమజాన్ నెల వరకు మాత్రమే క్రమం తప్పకుండా జుమా చదవతలచినచో ఇది అల్లాహు తాలా ఇష్టానుసారము నడుచుకోవడం అనబడదు. ఒకవేళ మనము కేవలం రమజాన్ వరకే పవిత్ర ఖుర్‌ఆన్‌ను పఠనము చేయడం తప్పనిసరి అని భావించి, తదుపరి రోజులలో పఠనమును పూర్తిగా మర్చి పోయినచో ఇది అల్లాహ్ ప్రీతిని పొందునట్లు అనబడదు. ఒకవేళ మనము రమజాన్ వరకు మాత్రమే దురుద్, దైవస్మరణను పరిమితం చేయదచినచో దీనిని అల్లాహుతాలా మన నుండి ఆశించలేదు. ఒకవేళ మనము మన సత్ప్రవర్తనలు, ఇతర సత్కార్యములను కేవలం రమజాన్ వరకు మాత్రమే విధిగా భావించి ఆచరించినచో వీటిని కూడ అల్లాహు తాలా మన నుండి

ఆశించలేదు. రమజాన్ మాసం ఒక శిక్షణ శిబిరం వంటిది. మీరు చేయుచున్న సత్కార్యములలో మిక్కిలి ప్రగతి చెందుటకు అల్లాహు తాలా రమజాన్ విధిగావించెను. ప్రతి రమజాన్ మాసం ముగిసినప్పుడు అది ఆరాధనలలో, సత్కార్యములలో మనలను క్రొత్త క్రొత్త లక్ష్యములకు, శిఖరములను చేర్చునదై కావలెను. అప్పుడే మనము ఆరాధనలో, సత్కార్యములలో నూతనోన్నత శిఖరాలను స్థాపించు వారమగుదుము. సుస్థిరతతో ఆయా సత్కార్యములను ఆచరించాలని అల్లాహు తాలా మనతో ఆశిస్తున్నాడు. అల్లాహ్ తాలా **అఖీముస్సలాత** నమాజులను సలుపుము అని ఆదేశించెను. నమాజులను నిర్ణీత సమయములో ఉత్తమ రీతిలో సలుపమని ఆజ్ఞాపించెను. అల్లాహ్ తాలా మరల **హాఫిజూ అల స్వలాతి వస్సలాతిల్ వుస్తా** ( బఖ్రా: 293) అని ఆదేశించెను. అనగా అన్ని నమాజులను, ప్రత్యేకంగా మధ్య నమాజును సరిగ్గా పాటించుము. 5 నమాజులు విధిగావించబడినట్లు ప్రతి ముస్లింకు తెలుసు. అందుకే 5 నమాజులను సల్పుమని ఆదేశించడం జరిగినది. ప్రత్యేకంగా మధ్య నమాజును సల్పుమని ఆదేశించడమైనది. **సలాతుల్ వుస్తా** అనగా మధ్య లేదా ముఖ్యమైన నమాజ్. అనగా నమాజ్ ప్రాముఖ్యతను పెంచునటు వంటి సమయం. ప్రతి నమాజ్‌ను అల్లాహుతాలా విధిగావించినాడు కావున ప్రతి నమాజ్ ముఖ్యమైనదే. అలాంటప్పుడు సలాతుల్ వుస్తాకు ఎందుకు ప్రాధాన్యత నిచ్చెను. ఎందుకనగా కొన్ని నమాజుల సమయమున మానవుడు వ్యక్తిగత లేదా ప్రాపంచిక కార్యములకు ప్రాధాన్యత నిచ్చును. ఫజర్ నమాజ్ సలుపుట కొందరికి కష్టముగా నుండును. కాని అప్పుడు లేచి ఫజర్ చదవడం వలన అల్లాహు తాలా సామీప్యము లభించును. కనుక అతని కొరకు అతి ముఖ్యమైన నమాజ్ అనబడును. తమ పని, వ్యాపారము వలన కొందరికి జొహర్, అసర్ నమాజులు చదవడం కష్టమగును. కావున వారి కొరకై ఆ నమాజ్ ప్రాముఖ్యత పెరిగిపోవును. అనగా కష్టపడి, ప్రయత్నించి మానవుడు వచ్చి అల్లాహు తాలాను ప్రార్థించినచో అల్లాహు తాలా అతని కృషిని అభినందిస్తు సత్కరించును. సత్కార్యములకు ప్రతిఫలముగా సత్కరించుటలో అల్లాహ్ తాలా అపరిమితుడు. కావున అతని మార్గంలో ప్రయత్నించే వారికి అతడు అధికముగా సత్కరించును. మానవుడు ప్రాపంచిక విగ్రహాలను, మనోవాంచలను ముక్కలు ముక్కలు చేస్తూ అతని వైపు అడుగులు వేసినచో అతని సత్కార్యములకు అవధులే ఉండవు.

రమజాన్ వరకు మాత్రమే పరిమితం చేయకుండా అనేక చోట్ల నమాజ్ గురించి అల్లాహ్ తాలా మనకు సూచించెను. అంతేగాకుండా నమాజులు, జుమఆలను గురించి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక ప్రత్యేకమైన ఆదేశమునిచ్చిరి. దానిని ఒక విశ్వాసి, అల్లాహ్ తాలా భీతి కలిగిన వ్యక్తి అనుక్షణం గుర్తుంచుకోవలెను. వారు సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లు ఉపదేశించిరి. 5 నమాజులు, జుమా వరకు రాబోవు జుమ వరకు, రమజాన్ రాబోవు రమజాన్ వరకు వాటి మధ్యలో జరిగిన పాపములను అతడు పెద్ద పాపములు చేయనంత వరకు తుడిచిపెట్టును.

(సహీ ముస్లిం, కితాబు త్తహారత్, బాబ్ స్వలాతుల్ ఖమ్స్, వల్ జుమఅత్....హదీస్ 552)

5 నమాజ్‌లు కఫ్ఫారహ్‌గా మారునని ఇక్కడ స్పష్టము చేయడమైనది. అది కూడ మానవుడు శతవిధాలా ప్రయత్నించి 5 నమాజులు సమయాను కూలముగా సల్పినప్పుడు, మరియు ప్రతి రెండు నమాజులకు మధ్య గల వ్యవధిలో పాపముల నుండి దూరముండుటకు ప్రయత్నించినప్పుడు, చిన్న చిన్న తప్పులు జరిగినచో అల్లాహ్ తాలా వాటిని క్షమించును. కాని నమాజును నిర్ణీత సమయములో పూర్తి నియమాలతో సలుపడం అందుకు నిబంధన.

5 నమాజులు విధిగావించబడినట్లుగా జుమా కూడ విధిగావించబడెనని తెలుపుచు మరల జుమా ప్రాముఖ్యతను కూడ స్పష్టము చేయడమైనది. సమయానుకూలముగా నమాజ్ సల్పవలెనను ఆదేశము గలదు, నమాజ్ సల్పినచో అల్లాహ్ తాలా తన అనుగ్రహం వలన వలన వారి చిన్న చిన్న తప్పులను కూడ క్షమించును, అంతేగాకుండా ఒకవేళ నమాజ్‌లను పూర్తి శ్రద్ధతో సల్పినచో మానవుడు అశ్లీలతల నుండి, చెడు వ్యసనాల నుండి కూడ కాపాడబడుతాడని దేవుని వాగ్దానము కూడ గలదు. మొత్తానికి 5 నమాజ్‌లు విధిగావించబడినట్లుగానే జుమ నమాజ్ కూడ విధిగావించబడినది. ఒక జుమా నుండి రాబోవు జుమా వరకు జరిగిన తప్పులు, పొరపాట్లు, చిన్న పాపములను కూడ అల్లాహ్ తాలా క్షమించును. ఈ వ్యవధిలో చిన్న పాపములు చేసినను అల్లాహ్ తాలా క్షమించునని దీని అర్థము కాదు. దీని అర్థమేమనగా మానవ బలహీనతల వలన ఏదేని తప్పు జరిగినచో నమాజులు, జుమాలో క్రమం తప్పకుండా పాపముల పట్ల క్షమాపణలు కోరుచు, ఇకపై ఇలాంటి తప్పులు చేయమని ప్రతిజ్ఞ చేసినచో అప్పుడు అల్లాహ్ తాలా క్షమించును.

జుమాలను క్రమం తప్పకుండ సలుపు ప్రాముఖ్యతను తెలుపుచు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. “ ఉదేశపూర్వకంగా వరుసగా మూడు జుమాలను వీడిన వ్యక్తి హృదయముపై అల్లాహ్ తాలా ముద్ర వేయుము.”

(సునన్ తిర్మిజి, కితాబుల్ జుమఅతి, బాబ్ మా జాఅ ఫి తరకిల్ జుమఅతి...హదీస్ సంఖ్య 500)

మరొక కథనములో “అతని హృదయము నల్లబడునని గలదు.”

(అల్రషిపు ముంతది అల్ ఆలుకతూ 3 డిసంబర్ 2010, సేకరణ అల మక్తబతుల్ షామిలతి)

ప్రతి ఒక్కరు జుమా ప్రాముఖ్యతను తెలుసుకోవలెను.

నేడు రమజాన్ మాసపు చివరి జుమా. రమజాన్ చివరి జుమా అనే ఉద్దేశముతో దానికి ప్రాముఖ్యతనిస్తూ, ఎలాగైనా ఈ జుమఅ నమాజ్‌ను సల్పవలెనను ఆకాంక్షతో కొందరు, ఇక్కడి పెద్ద మస్జిద్‌నకు వచ్చి చదవవలెనని మరి కొందరు నేడు వచ్చియుండవచ్చును.

జమాఅత్ సభ్యులకు జుమఅ యొక్క ప్రాముఖ్యతను గూర్చి పదే పదే తెలుపడం జరుగుతుంది. కొందరు సభ్యులే ఈ విషయంలో నేడు కూడ కొంచం అలసత్వం చూపుతుండ వచ్చును. కాని అలసత్వం వహించు వారందరు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఉపదేశమును ఆలకించిన తరువాత తమను గూర్చి ఆలోచించుకోవాలి.

రమజాన్‌లోని జుమాలను సల్పినచో లేదా రమజాన్‌లోని చివరి జుమఅను సల్పినచో పుణ్యములు లభించునని అల్లాహ్ తాలా తెలుపలేదు. ప్రతి జుమా ప్రాముఖ్యతను గూర్చి విడమర్చి తెల్పిరి. అల్లాహ్ తాలా ఇట్లనెను.

يٰۤاَيُّهَا الَّذِيۡنَ اٰمَنُوۡۤا اِذَا نُوۡدِىَ لِلصَّلٰوةِ مِنۡ يَّوۡمِ
الۡجُمُعَةِ فَاسۡعَوۡا اِلٰى ذِكۡرِ اللّٰهِ وَذَرُوا الۡبَيۡعَ ؕ ذٰ لِكُمۡ خَيۡرٌ لَّـكُمۡ اِنۡ كُنۡتُمۡ تَعۡلَمُوۡنَ (الجمعة:10)

అనగా ఓ విశ్వాసులారా! శుక్రవారపు ఒక భాగములో ప్రార్థన (నమాజ్) కొరకు పిలువబడినపుడు అల్లాహ్ తాలా స్తోత్రము వైపు వ్యాపారమును విడిచి శీఘ్రగతిలో వెళ్లుము. మీకు తెలిసియున్నచో మీ కొరకిది ఉత్తమమైనది.

ప్రతి జుమా నమాజ్‌ను ప్రత్యేక ఏర్పాట్లతో సలుపవలెనని విశ్వాసమును ప్రకటించిన ప్రతి విశ్వాసిని ఆదేశించడమైనది. తమ వ్యాపారములు, తమ కార్యములను, తమ ఇతరత్రా పనులను విడిచిపెట్టుము. మీ వ్యాపారములను, మీ కార్య కలాపాలను, మీ ప్రాపంచిక ప్రయోజనాలను అన్నింటిని వీడి కేవలం జుమఅ నమాజ్ సల్పవలెనను ఆలోచనలోనే ఉండుము. మీకు తెలిసినచో ఇది మీకు మేలు కలిగించునని, ఇందులో శభము గలదని అల్లాహ్ తాలా తెలుపెను. దీనితో మీ వ్యాపారములలో శుభము కలుగును. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తెల్పినట్లుగా ఎవరైన తెలిసి కూడ జుమఅ నమాజ్‌ను విడిచిపెట్టినచో వారి హృదయముపై ఒక ముద్ర వేయబడును. అలాంటి వారు స్వచ్ఛమైన విశ్వాసులు కారు. ఒకవేళ వారిలో నిజమైన విశ్వాసమున్నచో మానవుడు తన ప్రాపంచిక లాభముల కొరకు తమ జుమాలను ఎన్నడు త్యాగము చేయడు.

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక సందర్భములో జుమఅ నమాజ్‌ను సమయాను కూలముగా, క్రమం తప్పకుండా సల్పు విషయమును గూర్చి ఈ విధముగా తెల్పిరి. జుమఅ రోజు మస్జిద్ యొక్క ప్రతి ద్వారము ముందు ఒక్కొక్క దేవదూత నిలబడి యుండును. వారు మస్జిద్‌లో ప్రవేశించే వారి నామములను క్రమముగా వ్రాస్తు ఉంటారు. ఈ విధముగా వారు ఒక పట్టికను తయారు చెస్తారు. ఇమాం ప్రసంగం ప్రారంభించుటకు కుర్చొనగానే వారు తమ రిజిస్టర్‌ను మూసివేసి దైవ నామ స్మరణంలో నిమగ్నమై పోతారు.

(సహి బుఖారి, కితాబ్ బద ఉల్ ఖల్క్, బాబ్ జికర్రుల్ మలాఇక్...హదీస్ 3211)

మరొక కథనములో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ విధముగా తెల్పిరి, ప్రళయ దినమున ప్రజలు అల్లాహ్ తాలా ముందు జుమఅ నమాజ్‌లకు

వచ్చిన క్రమములో కూర్చోబెట్టబడుదురు.

(సునన్ ఇబ్నే మాజా, కితాబ్ అఖామతి స్వలాత్, బాబ్ మా జాఅ ఫి తహ్‌జీరి ఇలల్ జుమఅతి, హదీస్ 1094)

అనగా ఒకటి, రెండు, మూడు, నాలుగు అనే క్రమములో, కావున ఎలాంటి కారణం లేకుండా జుమఅ నమాజ్‌ల కోసం అలస్యముగా వచ్చు వారు ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధను తీసుకోవలెను. నేడు కూడ రమజాన్ మాసపు జుమాఅలు అయినందున ఇక్కడి సభ్యులు అందరి కన్న ముందుగా వచ్చి మస్జిద్‌లో కూర్చున్నారు. సాధారణ రోజులలో చూసినచో నేను వచ్చే వరకు కేవలం సగం మస్జిద్ మాత్రమే నిండి యుంటుంది. ఆ తరువాత నెమ్మది నెమ్మదిగా జుమ ప్రసంగం పూర్తి అయ్యే వరకు లేదా అంతకు కొంచం ముందు వరకు మస్జిద్ పూర్తిగా నిండిపోతుంది. కావున సాధారణ రోజులలో కూడ జుమఅల వైపు ప్రత్యేక శ్రద్ధను కనబర్చవలెను.

జుమాల విషయంలో నేను చెప్పదలచిన దేమనగా జుమా పురుషులపై విధిగావించబడెను. మహిళలు రాగలిగినచో మంచిదే. రావచ్చును తప్పు లేదు. అదనపు పుణ్యము లభించును. తల్లులు జుమఅ నమాజ్‌కు వచ్చినచో పిల్లలకు కూడ జుమా చదవాలనే శ్రద్ధ కలుగును, దాని ప్రాముఖ్యత కూడ తెలుసును. కాని జుమాలో హాజరగుట పురుషులకు మాత్రమే విధిగావించబడెను. ఈ విషయములో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశము చాలా స్పష్టముగా గలదు. వారు సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. జమాఅత్‌తో కలిసి జుమా సలుపుట ప్రతి ముస్లిం కర్తవ్యము. అనగా విధించబడెను. కాని నాలుగు రకాల వ్యక్తులకు మాత్రం మినహాయింపు గలదు. అనగా బానిసలు, స్త్రీలు, పిల్లలు, రోగులు.

(సునన్ అబూ దావూద్ , కితాబు స్వలాత్, బాబ్ వల్ జుమఅతు లిల్ మమ్‌లూకు వల్ మరఅతు హదీస్ 1067)

ఈ నాలుగు రకాల వ్యక్తులపై జుమఅ నమాజ్ విధిగావించబడలేదు. బానిసలు పూర్వ కాలంలో ఉండేవారు, నేటి కాలంలో ఆ ఆచారము లేదు. కాని ఈ దేశములో ఉద్యోగము చేసేవారు తమ యజమానులకు చెప్పి జుమా కొరకు జుమా సమయమున సెలవు తీసుకొనుటకు ప్రయత్నించవలెను. కొందరు ప్రయత్నించగా వారికి అనుమతి లభించినది. తప్పనిసరి పిరిస్థితులలో సమీపంలో గల ముగ్గురు, నలుగురు అహ్మదీయులు ఒక చోట చేరి జుమా సల్పవలెను. మహిళలపై జుమ విధిగావించబడకున్నను జుమ సల్పుటకు వచ్చు మహిళలలో చిన్న పిల్లల తల్లులు కొన్ని జాగ్రతలు పాటించాలి. పాలు త్రాగు పిల్లల తల్లులకు నేను తెల్పునదేమనగా మీరు మస్జిద్‌కు రాకుండ ఉన్నచో శ్రేయస్కరం. ఎందుకనగా పిల్లల ఆర్త నాధాల వలన ఇతరులకు జుమఅ ప్రసంగము వినుటలో, నమాజ్ సల్పుటలో ఆటంకములు ఏర్పడవచ్చును. కాని పండుగ నమాజ్‌లో ప్రతి ఒక్కరు అనగా స్త్రీ, పురుషులు పిల్లలు అందరు హాజరగుట అనివార్యము.

(సహీ బుఖారి, కితాబుల్ ఈదైన్, బాబ్ త్‌క్బీర్...హదీస్ 971)

పండుగ నమాజ్‌లో కూడ చిన్న పిల్లల తల్లులకు ఇక్కడ ఒక ప్రత్యేకమైన ఏర్పాట్లు చేయడమైనది. అక్కడ కూడ నమాజ్ సల్పుటకు అవకాశం లేనిచో ఒక ప్రక్కకు కూర్చొని ప్రసంగమును ఆలకించవలెను. ఈ రోజు జుమఅ నమాజ్‌కు అధిక సంఖ్యలో వచ్చారు కావున పురుషులు తప్పకుండా జుమఅ నమాజ్‌లు సల్పవలెనని శ్రద్ధ కల్పిస్తున్నాను,

మరల ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక రమజాన్ నుండి మరొక రమజాన్ వరకు జరిగిన తప్పులు క్షమించబడు విషయంను గూర్చి ఈ విధముగా తెల్పిరి: అల్లాహ్ తాలా ఒక రమజాన్ నుండి మరొక రమజాన్ మధ్యలో జరిగిన తప్పులను క్షమించును.

కాని గుర్తుంచుకోవలసిన విషయమేమనగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పాపములను క్షమించు విషయమును ఒక క్రమ పద్ధతిలో వివరించిరి. ముందుగా నమాజ్, ఆ తరువాత జుమఅ, ఆ తరువాత రమజాన్. ఈ క్రమ పద్ధతి ద్వారా కేవలం రమజాన్ మాసంలో చేసిన ఆరాధనల వలనే పాపములు క్షమించబడుతాయనే ఆలోచనలను దూరం చేసుకోవాలని గ్రహించాలి. ఈ క్రమ పద్ధతి మనకు ప్రతి రోజు చేయు ఐదు పర్యాయముల నమాజ్‌లుతో కూడిన ఏడు రోజుల నమాజ్‌లు తన ఆశ్రయంలోకి తీసుకొని జుమఅలో చేర్చుతూ, జుమ శుభముల నుండి మనకు ప్రయోజనంను చేకూర్చును. అదే విధముగా సంవత్సరమంతయు సల్పు జుమఅ నమాజ్‌లు రమజాన్ మాసంలో చేర్చుతూ రమజాన్ యొక్క శుభముల నుండి మనకు అనుగ్రహములను చేకూర్చును. ప్రతి రోజు సల్పు ఐదు పర్యాయపు నమాజ్‌లు నీ దాసుడు ఎంతో భక్తి శ్రద్ధలతో నమాజ్ సల్పుచూ పెద్ద పెద్ద పాపముల నుండి దూరమున్నాడని అల్లాహ్ సన్నిధిలో అర్జీ పెట్టుకొనును. అదే విధముగా ప్రతి జుమఅ నమాజ్ దేవుని సన్నిధిలో నీ ఈ దాసుడు ప్రతి రోజు ఐదు పర్యాయములు నమాజ్ సల్పుచూ పెద్ద పెద్ద పాపముల నుండి తనను తాను కాపాడుకొంటు, ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తెల్పినట్లుగా జుమఅ సమయంలో ఒక క్షణం దుఆలను స్వీకరించు క్షణం వచ్చును, దాని నుండి ప్రయోజనం పొందుచూ తమ దుఆలను స్వీకరింప జేసుకొనుటకు నీ ముందు మోకరిల్లాడని విన్నవించుకొనును. ఆ తరువాత రమజాన్ మాసం కూడ దేవుని సన్నిదిలో ఓ అల్లాహ్ ! నీ ఈ దాసుడు రమజాన్ హక్కులను చెల్లించుతూ, పాపముల నుండి దూరముంటూ, సత్కార్యములు కొనసాగించుతూ రమజాన్ మాసంలో అడుగిడినాడు, కావున నీవు నీ కరుణా హస్తములో అతనిని క్షమించి, నరకపు అగ్ని జ్వాలల నుండి అతడికి విముక్తి కల్గించు ఈ దశముల నుండి అతనికి ప్రయోజనమును చేకూర్చుము.

అల్లాహ్ తాలా చాలా కరుణా గలవాడు, దయామయుడు కావున అతని స్వభావంను కురిపిస్తూ మానవులను తన దుప్పటిలోకి తీసుకొని వారిని షైతాన్ దాడుల నుండి కాపాడును. ఈ ఇలాంటి ఆలోచనలతో ప్రతి రోజు ఐదు పర్యాయముల నమాజ్‌లు, జుమఅలు సల్పుచూ, రమజాన్ మాసపు ఆరాధనల హక్కులను నెరవేర్చుతూ దేవుని రక్షణ వలయంలోకి వచ్చి, రమజాన్ మాసము పవిత్ర వాతవరణం నుండి పావనుడిగా రూపుదిద్దుకొని బయటకు వచ్చు వారు ఎంతటి అదృష్టవంతులు. ఈ పవిత్రత అట్టి మానవున్ని ఎల్లప్పుడు అల్లాహ్ తాలా ఆరాధనల హక్కులను చెల్లించునట్లుగా చేయును.

పవిత్ర ఖుర్ఆన్ పఠించుట వైపు రమజాన్‌లో ప్రత్యేక శ్రద్ధ కలుగును. కనీసం ఒక్కొసారైనా పవిత్ర ఖురాన్ పూర్తి చేయాలని చాలా మంది ప్రయత్నిస్తుంటారు. ఎందుకనగా ఇది సున్నత్. కాని రమజాన్‌లో పవిత్ర ఖురఆన్ పఠనము చేసినందున ఇక ముందు ప్రతి రోజు క్రమం తప్పకుండా కొంతయినా పవిత్ర ఖుర్ఆన్ చదవాలని మనకు శ్రద్ధ కలుగవలేను.

నమాజుల వివిధ సమయముల గురించి అల్లాహ్ తాలా సూచించి, దాని ప్రాముఖ్యత తెలిపినట్లే ఈ ఆదేశము కూడ ఇచ్చెను. **వల్ ఖుర్ఆనిల్ ఫజర్, ఇన్న ఖుర్ఆనల్ ఫజ్‌రి కానా మష్‌హూదా** (బనీ ఇస్రాయీల్ :79). అనగా ఫజర్ సమయమున పవిత్ర ఖుర్ఆన్ పఠనమునకు కూడ ప్రాధాన్యత నివ్వుము. ఫజర్ సమయమున ఖుర్ఆన్ చదువుట నిచ్చయముగా సాక్ష్యమివ్వబడును. పవిత్ర ఖుర్ఆన్ చదువుట కేవలం ప్రత్యేక రోజుల కొరకు మాత్రమే విధిగావించబడలేదు. నమజులతో కలిపి దానిని ప్రస్తావించి దాని పఠన ప్రాముఖ్యతను పెంచెను.

పఠనముతో పాటు దానిని అర్థము చేసుకోవలసిన అవసరము గలదు. దాని అనువాదము చదువవలెను. తద్వారా అల్లాహ్ తాలా ఆదేశములు తెలియును. నేటి కాలములో ముస్లింలు అనబడు వారు కూడ దీనిని విస్మరించినందున క్రమం తప్పకుండా దీనిని పఠించవలసిన అవసరము మనపై గలదు. "పవిత్ర ఖుర్ఆన్‌ను గౌరవించిన వారు ఆకాశము నందు గౌరవము పొందుతారు" అని హజ్రత్ మసీహ్

ప్రొ॥ ముహమ్మద్ సలీమ్
Love for All Hatred for None
9949356387
9949146660
మస్రూర్ హొటల్
టీ, టిఫిన్, మీల్స్, చికెన్ బిర్యాని, ఫాస్టు ఫుడ్ లభించును.
నాయుడు పెట్రోల్ పంపు, ఖమ్మం రోడ్, వరంగల్, తెలంగాణ

SEELIN®
TYRE SAFETY SYSTEM
R. Subba Rao
Telengana Distributor
Mob : 9949412352
9492707352
Prevent Punctures For Tyres with Tubes and Tubeless
RS TRADERS
Office : Flat No G-5, Manikanta Paradise
Dwarakanagar, Boduppi, Rangareddy, Telangana - 500 092
E-mail: seelinhyd@gmail.com website: www.seelin.in

మౌవూద్ అలైహివసలాతు వస్సలాం తెల్పిరి.

(కిస్తియే నూహ్ , రూహాని ఖజాయిన్ 19, పుట 13)

ఆకాశమునందు గౌరవము పొందాలని ఆశించనివారెవరున్నారు. కావున పవిత్ర ఖుర్ఆన్ పఠనములో క్రమము, దాని ఆదేశాలపై ఆచరించుట తప్పకుండా దాని అనుగ్రహమును చేకూర్చును.

అదే విధముగా మరల అల్లాహ్ తాలా ఈ విధముగా తెలుపెను, ఒకవేళ మీరు సాఫల్యమును పొందాలనుకున్నచో నా నామ స్మరణంలో లీనము కమ్ము. జుమ నమాజ్ తరువాత మీరు మీ కార్యములలో నిమగ్నమైనప్పుడు కూడ దైవ నామ స్మరణలో లీనము కావలెను. దాని ద్వారనే మీకు సాఫల్యము లభించును. కావున పవిత్ర ఖుర్ఆన్ పఠన ప్రాముఖ్యతను దృష్టి యందుంచుకొని పఠనంలో ఎలాంటి అలసత్వమునకు అవకాశ మివ్వకూడదు. అదే విధముగా రమజాన్ మాసంలో అలవాటు చేసుకున్న దైవ స్మరణను తరువాత కాలంలో కూడ కొనసాగించినప్పుడే దాని నుండి మనకు ప్రయోజనం లభించును. అదే విధముగా ఇతర సత్కార్యములు, ఇతర గుణగణాలు.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం బైఅత్‌లో చేరు భాగ్యమును అల్లాహ్ తాలా మనకు కల్పించినందున అహ్మదీయులమైన మనము ఎంతో అదృష్టవంతులము. వారు అలైహిస్సలాం మనకు అనేక సందర్భాలలో, అనేక పద్ధతులలో మనలను సంస్కరించిరి, మనకు సన్మార్గాం చూపుతూ, మన దృష్టిని కేవలం అల్లాహ్ తాలా వైపు మరల్చుతూ , అల్లాహ్ తాలా ఆదేశాలను ఆచరించుటకు తగిన మార్గములను చూపిరి. వారు మన నుండి ఏమి ఆశిస్తున్నారు?. వారు పదే పదే మనకు ఈ విషయంలో శ్రద్ధ కల్పించిరి. నా బైతుల్‌లో చేరిన మీరు ప్రార్థనల ద్వారా, గొప్ప ప్రవర్తనల ద్వారా కూడ సదా తమలో పవిత్ర మార్పులు కలిగించుకొనుము. ఒక చోట వారిట్లునిరి. "మానవుడు పవిత్ర మార్పు. సత్యము, వినమ్రతతో అక్రమ మార్గములు, ఆశా ద్వారాములను మూసివేసి అల్లాహ్ తాలా ఆస్థానములో చేతులు చాపనిదే అల్లాహ్ తాలా సహాయ, సహాకారము పొందుటకు అతడు అర్హత సాదించడు. కాని అతడు అల్లాహ్ తాలా ఆస్థానములో మోకరిల్లుచూ, అతనితో దుఆ చేసినప్పుడు అతడీ స్థితి కరుణ, దయను ఆకర్షించును. అల్లాహ్ తాలా ఆకాశము నుండి మానవుని హృదయ లోతును చూచును. ఎక్కడైనా ఎటువంటి అంధకారము లేదా అన్యాయరాధన లేదా దురచారములోని ఏదేని భాగం ఒక అణువంత యున్నను అతని దుఆలను, ప్రార్థనలను అతని ముఖముపై త్రిపికొట్టును. అతని హృదయము అన్ని రకాల తుచ్ఛ కోరికలు, అంధకారము నుండి పవిత్రముగా యున్నదని చూచినచో అతని కొరకు కరుణమయ ద్వారములను తెరిచి, తన నీడలో తీసుకొని అతని సంరక్షణ బాధ్యతను స్వయముగా చేపట్టును.

(మల్ఫూజాత్ సంపుటి 5, పుట 396-397)

ఈ ప్రామాణికమును మనము ఎల్లప్పుడు స్థిరపర్చుకొనుటకు ప్రయత్నించాలి. మన ఆరాధనలు కేవలం అల్లాహ్ తాలాకే ప్రత్యేకమై యుండాలి. రమజాన్ తరువాత కూడ మనము మన ఆరాధనలను కొనసాగించువారము కావలెను. ఫలితముగా మనము ఎల్లప్పుడు అల్లాహ్ రక్షణ వలయంలో ఉంటూ దేవుని అనుగ్రహములను పొందువారములు అవును గాకా!.

మరల వారు తమ బైఅత్ పరంపరలో చేరిన వారిని ఎలాంటి ప్రామాణికముపై వీక్షించదలచెనో తెల్పుచూ ఇట్లనిరి. " ఈ పరంపరలో చేరి నాతో ఒక అనుబంధమును, శిష్యరికమును కల్గియున్న వారందరిని కోరునదేమనగా, సత్ప్రవర్తన, సత్కార్యములలో, దైవ భీతిలో ఉన్నత శిఖరమును అధిరోహించవలెను. ఎలాంటి అరాచకమును, ఉపద్రవమును, చెడు నడవడికను దరికి రానివ్వకూడదు. వారు ఐదు పర్యాయపు నమాజ్‌లను క్రమం తప్పకుండా సామూహికముగా సల్పువారు కావలెను. అబద్ధము ఆడరాదు, నోటితో గాని, ఇతరాత్ర విషయలతో గాని ఎవరిని బాధించకూడదు, వారు ఎలాంటి చెడు నడవడికకు బానిసలు కాకూడదు. ఎలాంటి ఆరాచకము, దుర్మార్గము, దౌర్జన్యము వంటి ఆలోచనలు కూడ వారి హృదయాలలో రానివ్వకూడదు........అన్ని రకాల మనో వాంచల నుండి, దుశ్చర్యల నుండి పూర్తిగా దూరముండవలెను. కేవలం దేవుని పవిత్ర హృదయము, ఎలాంటి కీడు తలపెట్టని వారుగా సున్నిత, మృదు స్వభావం గలవారుగా మారవలెను. "

(మజ్‌ముఅ ఇష్తిఆరాత్ సంపుటి 3, పుట 46-47)

మరల వారిట్లు తెల్పిరి: "ప్రతి చెడు ఎదుర్కొననది కాదు. అందుకే అధిక సమయాలలో క్షమించు గుణమును అలవర్చుకొనుము. సహానం, ఓర్పుతో వ్యవహరించుము".

(మజ్‌ముఅ ఇష్తిఆరాత్ సంపుటి 3, పుట 48)

ఈ గుణాలను, ఈ అలవాట్లను అలవర్చుకొనుమని ఆదేశించడమైనది. గొడవలు, తగాదల నుండి దూరముండుటకు కేవలం రమజాన్ మాసంలోనే **ఇన్ని సాయిముడ్** అనగా నేను ఉపవాస వ్రతమును పాటిస్తున్నాను అని తెల్పుకోకుండా రమజాన్ మాసపు శిక్షణ నుండి ప్రయోజనం పొందుతూ తమ జీవితంలో శాశ్వత పరమైన ఉన్నత లక్షణాలను అలవర్చుకొనుటకు ప్రయత్నించవలెను.

వారు మరొక చోట ఈ విషయమును తెల్పుచూ ఇట్లనిరి: " మీ హృదయాలు మోసకారితనం నుండి పరిశుభ్రము కావలెను, మీ చేతులు దౌర్జన్యము చేయకూడదు, మీ కన్నులు అశ్లీలతల నుండి పవిత్రమైనవిగా యుండవలెను. మీ హృదయంలో కేవలం సత్యము, సేవా దృక్పథం తప్ప మరేమి ఉండకూడదు. "

(మజ్‌ముఅ ఇష్తిఆరాత్ సంపుటి 3, పుట 46-47)

( సన్మార్గముపై నడుచువారు, మానవ సేవకు ప్రాధాన్యత నిచ్చువారు, తమ కన్నులను అన్ని రకాల చెడు చూపుల నుండి కాపాడుకొను వారు కావలెను.)

మరల వారిట్లు తెల్పిరి: "ఒకవేళ నేను చెప్పినట్లు మరియు అల్లాహ్ తాలా మిమ్ములను కోరుకున్నట్లుగా మీరు నడుచుకున్నచో దేవుడు మీ స్వంతమే అగునని నిశ్చయముగా తెలుసుకో, మీరు పడుకున్నచో అతడు మీ కోసం మేలుకొనును, మీరు మీ శత్రువులను గుర్తించకున్నను, అతడు మీ శత్రువులను గుర్తించును. వారి ఆగడాలను అరికట్టును. "

(కిస్తియే నూహ్, రూహాని ఖజాయిన్, సంపుటి 19, పుట 22)

ఈ విషయాలన్ని మనము ఎల్లప్పుడు మన ముందు ఉంచుకోవలెను. ఈ విషయాన్ని వారు పదే పదే మనకు తెల్పిరి. ఒకవేళ మీరు ఈ విషయాలను పట్టించుకొననిచో మీరు చేసిన బైఅత్ వలన ఎలాంటి ప్రయోజనం కలుగదు. వారు ఎంతో ఆవేదనతో మనకు ఒక ప్రణాళికను అందించిరి. అందులో నుండి కూడ

## హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సత్యమునకు ఒక గొప్ప నిదర్శనము

وَلَوْ تَقَوَّلَ عَلَيْنَا بَعْضَ الْأَقَاوِيلِ ۔ لَأَخَذْنَا مِنْهُ بِالْيَمِينِ ۔ ثُمَّ لَقَطَعْنَا مِنْهُ الْوَتِينَ ۔

అనగా కొన్ని విషయములను అతడు (ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం) మా వైపు అంటగట్టి యుండినచో మేమతనిని తప్పక కుడి చేతితో బంధించువారము. తరువాత నిశ్చయముగా మేము అతని మెడనరమును కోసివేయువారము. (అల్‌హాఖ్ఖహ్:45-47)

అహ్మదియ్య జమాఅత్ వ్యవస్థాపకులైన హజ్రత్ అహ్మద్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని మసీహ్ మౌవూద్ మహ్దీ మాహూద్ అలైహిస్సలాం ఇస్లాం సత్యము, ఆహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో తన ఆధ్యాత్మిక బంధము గురించి అనేక సార్లు అల్లాహ్ తఆలా ప్రమాణము చేయుచు నేను అల్లాహ్ తఆలా తరపున అవతరించితినని చెప్పినారు. ఇటువంటి ఎన్నో ఉపదేశములను సమకూర్చి ఒక పుస్తకము

**"అల్లాహ్ ప్రమాణము"**

పేరిట ప్రచురించబడినది. ఈ పుస్తకమును పొందుటకు ఔత్సాహికులు క్రింది చిరునామా/ఇ మెయిల్ ద్వారా సంప్రదించి ఉచితముగా పొందగలరు.

email: javidashu123@gmail.com
Mobile:98663 58609,75693 58609
Postal Address: Muhammad Javed Ahmad
H.No. 3-4-772, Opp: C.C.Shroff Hospital
BARKATPURA, KACHIGUDA, 500 027

Fazal Homeo Clinic
Dr.K.Mahboob Saheb Cell: 9849243948
M.Sc.D.H.Sc,L.L.B.
CONSULTANT HOMEOPATH
Cpecialist in the Treatment of Chronic Diseases,
Kidney Stones, Fits, Mental Diseases.
20-2-624/K, Maruthi Nagar, Korlagunta, TIRUPATI

నేను కొన్ని విషయాలను మీ ముందు ప్రస్తావిస్తాను. మనము ఎంత వరకు ఆ ప్రణాళికకు అనుగుణముగా నడుచుకుంటున్నావో మనలను మనవే పరిశీలించుకోవలసిన అవసరం గలదు.

వారిట్లు తెల్పిరి: " మీ అంతర్గము, బహిర్గతము ఒకటి కానంత వరకు మీరు అతని సన్నిదిలో స్వీకరించబడరు, పెద్ద వారులుగా నిలుస్తూ చిన్నవారిపై ప్రేమను చూపుము, హేళన చేయకుము. జ్ఞానుడవై అజ్ఞానులకు బోధించుము, విజ్ఞానంను ప్రదర్శించకుము, వారిని అవమాన పర్చకుము. ధనవంతుడవై పేదవారికి చేయుతనివ్వా, వారిపై గర్వమును ప్రదర్శించకుము, వినాశనపు మార్గాల నుండి భయపడుము, దేవునికి భయపడుము, దైవభీతిని ఏర్పర్చుకొనుము, మానవులను పూజించకుము, నీ దేవుని వైపు నీ దృష్టిని మరల్చుము, ప్రపంచము నుండి మనస్సును మరలించుము, అతని కోసమే జీవించుము, అతని కోసమే అన్ని రకాల చెడులను, పాపములను అసహించుకొనుము, ఎందుకనగా అతడు పవిత్రుడు. నీవు దైవభీతితోనే రాత్రి గడిపినట్లు ప్రతి ఉదయం సాక్ష్యమివ్వవలెను. రోజంతయు నీవు భయపడుచూ గడిపావని ప్రతి సాయంత్రము సాక్ష్యమివ్వలెను. ప్రపంచపు శాపనార్థలకు భయపడకుము, అవి అలుముకున్న ప్రోగ వలె మాయమవును. అవి దినమును రాత్రిగా మార్చలేవు. అందుకే నీవు కేవలం దేవుని శాపనార్థములకు భయపడుము. అవి ఆకాశం నుండి వచ్చును, అవి పడిన వారి ఇరులోకములు నాశనమగును. నీవు నామ మాత్రపు ప్రదర్శనలతో నిన్నునీవు కాపాడుకోలేవు. ఎందుకనగా నీ దేవుడు మానవుల అంతరంగికమును కూడ తెలుసుకొనువాడు. నీవు అతనిని మోసం చేయగలవా?. అందుకే నిన్ను నీవు సరి దిద్దుకొనుము, పవిత్రతను అలవర్చుకొనుము, స్వచ్ఛముగా తయారు కమ్ము. ఒకవేళ నీలో ఏ కొంచం చీకటి మిగిలి ఉన్నా కూడ అది మీ వెలుగును పూర్తిగా దూరం చేయును. ఒకవేళ మీ ఏ భాగంలోనైన గర్వము, ప్రదర్శనకారి, స్వార్థం, నిర్లక్ష్యం ఉన్నచో మీరు స్వీకరించ బడుటకు అర్హులు కారు, నీవు ఆచారించే కొన్ని విషయాల వలన నేను చేయవలసిన పనులన్ని చేశానని నిన్ను నీవు మోసం చేసుకునే వాడివి కాకుము. ఎందుకనగా మీ ఉనికి మొత్తములో మార్పు రావలెనని అల్లాహ్ ఆశిస్తున్నాడు. అతడు మీ నుండి ఒక మరణంను కోరుకుంటున్నాడు, దాని తరువాత మీకు ఒక నూతనమైన జీవితమును ప్రసాధించును. మీరు త్వరగా పరస్పరం సయోధ్యతను కుదుర్చుకొనుము. మీ సోదరుల తప్పులను క్షమించుము. తమ సోదరులతో సయోధ్యతను కుదుర్చుకొనుటకు సిద్ధముగా లేని వారు ఆరాచకులు. వారు కోసివేయబడుదురు, ఎందుకనగా వారు భేద భావాలను సృష్టిస్తున్నారు. నీవు నీ మనోవాంచలను పూర్తిగా అంతమొందించుకొనుము. పరస్పర ద్వేషములను వీడుము. నిజాయితిపై నిలుస్తూ పొరపాటు జరిగిన వాడి వలె వ్యవహరించుము, ఫలితముగా నీవు క్షమించబడుదువు. ఆత్మ వంచనను వీడుము, ఎందుకనగా నీవు పిలుబడు ద్వారము నుండి లావు గల వ్యక్తులు ప్రవేశించలేరు. దేవుని నోటి నుండి వెలువడిన వాటిని నేను తెల్పిన కూడ పట్టించుకొని వ్యక్తిని మించిన దురదృష్టవంతుడు మరొకరుందురా?. పరలోకములో దేవుని ప్రీతిని నీవు పొందగోరినచో నీవు ఒకే తల్లికి పుట్టిన ఇద్దరు కుమారుల వలె వ్యవహరించుము. మీలో మీ సోదరుని తప్పులను అధికముగా క్షమించువాడే మీలో గౌరవనీయుడు. మొండి వైఖరి ప్రదర్శించువాడు, క్షమించని వాడు దుర్మార్గుడు. అలాంటి వారికి నాతో ఎలాంటి సంబంధము లేదు." మరల వారిట్లు తెల్పిరి: " చెడ్డ వాడు దేవుని ప్రీతిని పొందలేడు, గర్వితుడు అతని ప్రీతిని పొందలేడు, దౌర్జన్యుడు అతని ప్రీతిని పొందలేడు, మోసగాడు అతని ప్రీతిని పొందలేడు, అతని నామము పట్ల పౌరుషం చూపని ప్రతి ఒక్కరు అతని ప్రీతిని పొందలేరు.

ప్రతి అపవిత్ర కన్ను అతనిని చూడలేదు, ప్రతి అపవిత్ర హృదయము అతనిని గుర్తెరుగదు, అతని కోసం అగ్నికి ఆహుతి అయ్యేవారు అగ్ని నుండి కాపాడబడుదురు, అతని కోసం రోదించు వారు, తప్పక ఆనందం పొందెదరు. అతని కోసం ప్రపంచమును వీడు వారికి అది తప్పక లభించును. నీవు సహృదయముతో, స్వచ్ఛతతో, ఉత్సాహ భరితముగా అతని వైపు అడుగిడుతూ అతనికి మిత్రువుడి కమ్ము. ఫలితముగా అతడు కూడ నీ మిత్రుడు కాగలడు. నీవు నీ సఉద్యోగులపై, నీ భార్యలపై, నీ పేద సోదరులపై దయను చూపుము. ఫలితముగా నీవు ఆకాశంపై కరుణించ బడుదువు. నీవు నిజముగా అతని వాడవై పొమ్ము, అతడు కూడ నీ వాడగును. ఆకాశ అధికారి అనుమతి లేనిదే ఏ కష్టము కూడ నేలపైకి రాదు. ఆకావం నుండా అతని కరుణ రానిదే ఏ కష్టము కూడ దూరము కాదు. కావున నీవు కొమ్మను కాకుండా మొదలును పట్టుకోవడం లోనే నీ వివేకం గలదు. మీకు నేను బోధించే విలువైన బోధన ఏమనగా, మీరు పవిత్ర ఖుర్ఆన్ను వియోగుల వలే వదిలి వేయకుము, అందులోనే మీ జీవితం గలదు. పవిత్ర ఖుర్ఆన్ను గౌరవించిన వారే ఆకాశంపై గౌరవించబడుదురు. ప్రతి హదీస్పై, ప్రతి సంభాషణపై పవిత్ర ఖుర్ఆన్కు ఆధిక్యతనిచ్చు వారికే పరలోకములో ఆధిక్యత లభించును. మానవజాతి కొరకు భూమండలంపై మరే గ్రంథము లేదు, కాని పవిత్ర ఖుర్ఆన్ ఒక్కటే. ఆదామ్ సంతానం కోసం నేడు ఏ సందేశహరుడు, పైరవి చేయువాడు లేడు, కాని హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాము అలైహి వసల్లం ఒక్కరే. కావున నీవు ఆ వైభవోపేతమైన ప్రవక్త పట్ల స్వచ్ఛమైన ప్రేమను పెంచుకొనుము. అతనిపై మరొకరికి ఏ విధముగా కూడ ప్రాధాన్యత నివ్వకుము. ఫలితముగా నీవు ఆకాశంపై మోక్షపరుడిగా గుర్తించబడుదువు. మోక్షమనునది మరణించిన తరువాత బహిర్గతమవునది కాదు. వాస్తవమైన మోక్షము ఈ ప్రపంచములోనే ఉండగానే దాని వెలుగును బహిర్గత పర్చును. మోక్షపరుడు ఎవరు?. దేవుడు వాస్తవముగా ఉన్నాడని, హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం అతనికి మరియు సమస్త మానవజాతికి ఒక సంగమ పురుషుడని విశ్వసించడమే. ఆకాశం క్రింద అతని స్థాయి గల మరోక సందేశహరుడు లేడు, పవిత్ర ఖుర్ఆన్ వంటి ఖ్యాతి గాంచిన మరొక గ్రంథము లేదు. దేవుడు ఎవరి కోసం శాశ్వత జీవితంను కోరుకోలేదు కాని ఈ వైభవోపేతుడైన ప్రవక్త యొక్క శాశ్వత జీవితంను. "

( కిస్తియే నూహ్, రూహాని ఖజాయిన్ సంపుటి 19, పుట 12-14)

ఈ విషయాలన్ని తెల్పిన తరువాత వారు మరల ఇట్లు హెచ్చరించిరి, " ఈ విషయాలన్ని తెల్పిన తరువాత నేను మరల మీకు తెల్పుచున్నాను, మేము భాహ్యముగా బైఅత్ చేశామని భావించకుము. భావ్యాము ఏ ప్రయోజనము చేకూర్చలేదు. అల్లాహ్ తాలా హృదయాలను చూసును."

( కిస్తియే నూహ్, రూహాని ఖజాయిన్ సంపుటి 19, పుట 18)

అల్లాహ్ తాలా అతని ప్రవక్త చెప్పిన మాటలు, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహివస్సలాం సవివరంగా తెలాపిన విషయములను సదా మనము గుర్తుంచు కొంటూ తమ జీవితమును గడుపుటకు ప్రయత్నిస్తామని మనలోని ప్రతి ఒక్కరు ప్రతిజ్ఞ చేయుచు రమజాన్నకు వీడ్కోలు పలుకవలెను. మనము ఇట్లు చేసినప్పుడే మనము రమజాన్ను అల్లాహ్ తాలా అలని ప్రవక్త ఆదేశము ప్రకారము గడుపుటకు ప్రయత్నించినామని అనవచ్చును. అల్లాహ్ తాలా ఇందుకు మనందరిని అనుగ్రహించుగాక!

నమాజ్ల తరువాత నేను పరోక్ష జనాజ నమాజ్ను చదువించెదను. వారు శ్రీమతి ముష్తాక్ జుహ్ర భర్త శ్రీ చౌద్రీ జహూర్ అహ్మద్ బాజ్వా గారు ఆఫ్ రబ్వా గారిది, వీరు జూన్ 12 వతేది రాత్రి 8 గంటల 45 ని॥లకు 91 సంవత్సరాల వయస్సులో పరమపదించిరి. ఇన్నాలిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్. వారి






తండ్రి గారి పేరు చౌదరి ఇనాయతుల్లాహ్. వీరు 14 సంవత్సరాల వయస్సులోనే హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాని రజియల్లాహు అలనుహు గారి హస్తములపై బైఅత్ చేసిరి. వీరి వివాహం 1944వ సంవత్సరములో గౌ॥ చౌద్రీ జహూర్ అహ్మద్ బాజ్వా జీవిత అంకితుల గారితో హజ్రత్ మౌలానా గులాం రసూల్ రాజీకి గారు జరిపించిరి. ఆ సమయంలో వారు చాలా పెద్ద ప్రసంగమునే ఇచ్చిరి. అందులో వారు అల్లాహ్ తాలా యొక్క కొన్ని అనుగ్రహములను గూర్చి వివరించిరి. మొత్తానికి ఇదొక పెద్ద ప్రసంగము. కాని వారి వివాహం వలన వారి కుటుంబములో అహ్మదియ్యత్ వ్యాపించినది. అల్లాహ్ తాలా వీరికి ముగ్గురు కుమారులను, ఇద్దరు కుమార్తెలను అనుగ్రహించెను.

చౌద్రీ జహూర్ అహ్మద్ బాజ్వాగారు ఇంగ్లాండ్‌లో ముభల్లిఘ్‌గా కూడ సేవలందించిరి. 1955లో తిరిగి రబ్వా వెళ్లిరి. ఆ తరువాత నాయిబ్ నాజిర్ ఇస్లాహ్ వ ఇర్షాద్‌గా, నాజిర్ జిరఅత్‌గా, నాజిర్ ఉమూరే ఆమాగా సేవలందించిరి. చాలా కాలం వరకు వీరు మూడవ ఖలీఫ గారి ప్రైవేట్ సెక్రటరిగా కూడ బాధ్యతలు చేపట్టిరి. ఆ తరువాత నాజిర్ తాలీముల్ ఖుర్ఆన్‌గా కూడ సేవలందించిరి. అంతేగాకా వారు మారి మరణం వరకు సదర్ సదరంజుమన్ అహ్మదియ్యాగా బాధ్యతలు చేపట్టిరి. గౌ॥ ముష్తాఖ్ జౌహర గారు తన జీవిత అంకిత భర్తతో ఎంతో ఆదర్శ ప్రాయముగా జీవితమును కొనసాగించిరి. ఒక జీవిత అంకితుడికి భారమగు ఏ కోరిక కూడ వారు కోరలేదు. 1944లో వారి వివాహం జరిగినది. 1945వ సంవత్సరమున వారికి ఒక కుమారుడు జన్మించెను. వారి కుమారుడు ఒక నెల బాలుడిగా ఉన్న రోజులలోనే బాజ్వా గారిని లండన్‌కు ముభల్లిఘ్‌గా పంపించడం జరిగినది. భారతదేశము, పాకిస్తాన్ రెండు విడిపోవుచున్న సమయంలో కూడ వారు లండన్‌లోనే ఉండిరి. ఆ సమయంలో వారి శ్రీమతికి కొన్ని కష్టాలు ఎదురైనాయి, ఆ తరువాత 1951 నుండి 1955 వరకు బాజ్వా గారి శ్రీమతి బాజ్వా గారితో ఇక్కడ లండన్‌లోనే ఉండిరి. ఆ సమయంలో ఇక్కడి ముభల్లిఘ్‌లకు ఎలాంటి సౌకర్యాలు ఉండేవి కావు. జమాఅత్ ఆర్థిక పరిస్థితి కూడ చాలా దయనీయముగా ఉండేది. చాలా కష్టముగా వారి జీవితం గడిచినది. అయినా కూడ వారు ఏనాడు ఎలాంటి పిర్యాదులు చేయలేదు. పైగా ఎంతో ప్రశాంతముగా జీవితంను గడిపిరి. తరువాత కాలంలో వారురబ్వాలోని జమాఅత్ గృహాలలో ఉండేవారు, ఆ తరువాత దారుస్సమద్ ఉత్తరాన వారొక స్వంత ఇల్లును నిర్మించుకొని, అక్కడే ఉండసాగిరి. ఎందుకనగా వారు భూస్వాములు. కావున వారి వ్యవసాయమును చూసుకొనుటకు, లేదా వారి గ్రామానికి చెందిన విద్యార్థులు రబ్వాలో చదువుకోవడానికి వచ్చేవారు. బంధు మిత్రువులతో పాటు ఇతరులు కూడ వారి గృహములోనే ఉండేవారు. వారి గృహము పెద్దది కాకున్నను, ప్రతి రోజు వారి గృహములో 15 నుండి 20 మంది వరకు ఉండేవారు. వారికి అతిథి మర్యాధలు కూడ వారు ఎంతో ఘనంగా చేసేవారు. వారి కుమారుడు ఇలా వ్రాసెను. ప్రతి రోజు తహజ్జుద్ నమాజ్‌తో వారు దినచర్యను ప్రారంభించేవారు. ఫజర్ నమాజ్ తరువాత ప్రతి రోజు గట్టిగా పవిత్ర ఖుర్ఆన్ పఠనము చేసేవారు. ఆ తరువాత వారి వద్ద ఉన్న గేదల నుండి పాలు తీయించేవారు, వారి వీధిలో ఉన్న పేద వారందరు వారి వద్దకు మజ్జిగ తీసుకవెళ్ళడం కోసం వచ్చేవారు. వారిది ఒక పెద్ద వరస ఉండేది. వారందరికి మజ్జిక ఇచ్చేవారు, ఆ తరువాత వారు గృహ కార్యములు చక్కబెట్టేవారు, ఆ తరువాత వారు సామాజిక సేవ కోసం సమయం వెచ్చించే వారు, మరల ఇలా వ్రాసిరి: పవిత్ర ఖుర్ఆన్‌తో వారికి చాలా ప్రేమ ఉండేది. హజ్రత్ సయ్యిదా మరం సిద్దీఖ్ సాహేబా భర్త హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాని (ర) గారి వద్ద ఖుర్ఆన్ మజీద్, అనువాదము నేర్చుకొనిరి. ప్రతి ఒక్కరితో ఎంతో ఆప్యాయతతో వ్యవహరించేవారు. అతిథి మర్యాధల గూర్చి నేను ఇప్పుడే తెలుపాను. వారు లండన్‌లో ఉన్న కాలంలో అతిథి మర్యాధల కోసం ఎలాంటి ఫండ్ ఉండేది కాదు, అలాంటి సమయంలో వారే అతిథి మర్యాధులు చేసేవారు. ఆ తరువాత వారు బేకింగ్ నేర్చుకొని వచ్చి ప్రతి అతిథికి బేకింగ్ చేసి వడ్డించేవారు. ఇతరాత్ర వస్తువులను కూడ వారికి అందించేవారు.

అల్లాహ్ తాలా వీరి స్థాయిని పెంచును గాకా!, వారిని మన్నించు గాకా!, వారి సంతానానికి కూడ వారి సత్కార్యములను అలవర్చుకొను భాగ్యమును ప్రసాదించును గాకా! (ఆమీన్)

( 2 పేజి తరువాత)

భర్త వైపు నుండి ఒక తలాక్ పూర్తి అయినట్లుగా లెక్కించబడును.

ఇది ధర్మ శాస్త్రము ప్రకారం తలాక్ ఇచ్చే విధానం. వ్రాత పూర్వకముగా లేదా నోటి ద్వారా ఇద్దరు సాక్ష్యుల మధ్య తలాక్ ఇచ్చుటకు ముందు ఎన్నో ప్రక్రియలను దాటవలసి ఉంటుంది. అందులోక ప్రక్రియ భార్య, భర్తల మధ్య సయోధ్యత కుదుర్చుటకు పూర్తిగా ఇరుపక్షల వారు ప్రయత్నించుట. దీనినే తహకీమ్ అందురు. ఒకవేళ సయోధ్యత కుదరక పోయినను తలాక్ ఇచ్చినను 90 రోజుల వ్యవధిలో భర్తకు తాను తీసుకున్న నిర్ణయముపై ఆలోచించుకునే పూర్తి అవకాశము గలదు. ఈ వ్యవధిలో మనసు మార్చుకున్నచో తాను ఇచ్చిన తలాక్‌ను రద్దు చేసుకోవచ్చును. తలాక్ ను ఒకటి తరువాత మరొకటిగా ఉపయోగించుకోవాలని, వివిధ సమయాలలో చాలా గాఢముగా ఆలోచించి తప్పని పరిస్థితులలో మాత్రమే ఉపయోగించుకోవాలనేదే ఇస్లాం ధర్మశాస్త్ర ఆకాంక్ష. అలా కానిచో మూడే కాదు మూడు లక్షల సార్లు తలాక్‌ను ఉపయోగించుకునే హక్కు ఉన్నను వాటిని ఒకే సమయంలో ఒకే వేదికపై ఉపయోగించుకున్నచో వాటి వలన ఎలాంటి ప్రయోజనం చేకూరదు. ఒకవేళ ధర్మ శాస్త్రము ఆకాంక్ష కూడ ఒకే వేదికపై మూడు తలాక్‌లు ఇచ్చుటయే అయినచో అలాంటప్పుడు మూడు తలాక్‌ల అవసరం ఏమి యున్నది? ఒక్కటే చాలును కదా!. ఈ విషయాన్ని చాలా నిశితముగా ఆలోచించుము. ఇదే కాకుండా ఒకవేళ ఒకే వేదికపై మూడు తలాక్‌లు ఒకేసారి ఇచ్చినచో, ఆ మూడు తలాక్‌ల ప్రక్రియ పూర్తి అయినచో తమ తప్పును తెలుసుకుని సరిదిద్దుకునే అవకాశం వారికి ఎక్కడ లభిస్తుంది?. లభించదు. ఇలా అయినచో తప్పును సరిదిద్దుకునే అకాశము కల్పించలేదని ధర్మ శాస్త్రముపై ఆరోపణలు తలెత్తును. కావున ఈ ప్రకారముగా చూసినచో ఇస్లాం ధర్మ శాస్త్రములో ఒకే వేదిక మూడు తలాక్‌లు ఇచ్చే ఆచారానికి ఎలాంటి ప్రాముఖ్యత లేదని పవిత్ర ఖుర్ఆన్ మరియు హదీస్‌ల ఆధారముగా తెలుస్తుంది. ఒకవేళ ఎవరైనా మూర్ఖముగా, అవివేకముగా ఒకే వేదికపై మూడు తలాక్‌లు ఇచ్చినను దానిని ఒకే తలాక్‌గా భావించడం జరుగుతుంది గాని మూడు తలాక్‌లుగా మాత్రం కాదు. పవిత్ర ఖుర్ఆన్‌లో అల్లాహ్ తాలా ఎంతో స్పష్టముగా ఈ విషయమును ఈ విధముగా తెలియజేసెను, **అత్తలాకు మర్రతాని ఫ ఇమ్‌సాకున్ బి మఅరూఫిన్ అవ్ తస్రీహున్ బి ఇహ్‌సానిన్** అనగా రద్దు చేసుకొనుటకు వీలు కల్గు తలాక్‌లు కేవలం రెండు సార్లు మాత్రమే, అందుకు అనుచర వర్గం ఓ రసూలుల్లాహ్ మూడవ తలాక్‌ను గూర్చి ఎక్కడ ఉన్నదని ప్రశ్నించగా, హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం **ఫ ఇమ్‌సాకున్ బి మఅరూఫిన్ అవ్ తస్రీహున్ బి ఇహ్‌సానిన్** లో ఉన్నదని తెల్పిరి. ఇక్కడ రెండు సార్లు అని తెల్పిన దానిలోనే ఒకటి తరువాత మరొకటి అనే అర్థం గలదు. అనగా క్రమ క్రమముగా రెండు వేరు వేరు సందర్భాలలో రెండు తలాక్‌లు ఇవ్వలెను. ఆ తరువాత ఇచ్చే మూడవ తలాక్‌తో వివాహ బంధం పూర్తిగా తెగిపోతుంది. ఆ భార్య, భర్తలు జీవితంలో ఎన్నడు మరల వివాహం చేసుకోకూడదు. ఒకవేళ చేసుకోదలచినచో పవిత్ర ఖుర్ఆన్‌లో గల **హత్తా తన్‌కిహ జౌజన్ ఘైరహు** అనే ఆదేశమును పూర్తి చేయవలసి యుండును.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లు తెల్పిరి:

"ఒకవేళ ఒకే వేదికపై మూడు తలాక్‌లు ఇచ్చినచో ఆ వ్యవధి పూర్తి అయిన తదుపరి కూడ మరల తన పూర్వపు భార్యతో వివాహం చేసుకునే అవకాశంను ఆ భర్తకు కల్పించడం జరిగినది. ఎందుకనగా ఆ తలాక్ ధర్మ బద్ధమైన తలాక్ కాదు. వాస్తవానికి పవిత్ర ఖుర్ఆన్‌ను క్షుణ్ణముగా పరిశీలించినచో తెలియునదేమనగా భార్య, భర్తలు ఇరువురు తమ వైవాహిక జీవితంను వదులుకొని వేరు వేరుగా జీవనం కొనసాగించడం దేవునికి ఏ మాత్రం ఇష్టం లేదు. ఇందు మూలముగానే అతడు తలాక్ విషయంలో ఎన్నో కఠిన నిబంధనలను ఏర్పాటు చేయడం జరిగినది. నిర్దేశిత సమయం ప్రకారం మూడు తలాక్‌లు ఇవ్వడం, వారు ఒకే చోట కలసి మెలసి ఉండడం మొ॥ ఆంక్షలన్ని బహుశా వారు ఏదో ఒక రోజు తమ మనస్పర్థలన్నింటిని వదిలి పరస్పరం సయోధ్య కుదుర్చుకుందురనే ఆకాంక్షతోనే విధించడం జరిగినది. .......... అల్లాహ్ తాలా ఈ విధముగా తెలుపెను. **అత్తలాకు మర్రతాని** (బఖ్రా: 230) అనగా రెండు సార్లు తలాక్ ఇచ్చిన తరువాత ఆమెను ఇకపై మంచిగా తన దాంపత్యములో ఉంచుకోవలెను లేదా ఉపకారము చేయుచూ ఆమెను సాగనంపవలెను. ఒకవేళ చాలా కాలం గడిచిన తరువాత కూడ వారిలో సయోధ్య కుదరనిచో ఇకపై వారి మధ్య సయోధ్య కుదురుతుందనే నమ్మకం చాలా తక్కువగా ఉండును." **(మల్ఫూజాత్ సంపుటి 3, పుట 213).**

**(రాబోవు సంచికలో చదువుము)**

( 12 పేజి తరువాత)

"వివాహములోని ఒక ఉద్దేశమేమనగా వివాహము ద్వారా దైవ దాసులు జన్మించి అతన్ని ప్రార్థింతురు. అల్లాహ్ తఆలా నిర్ణయించిన రెండవ ఉద్దేశమేమనగా పురుషులు తమ భార్యల ద్వారా, భార్యలు తమ భర్తల ద్వారా దుష్ట చూపు, దుష్కర్మల నుండి సురక్షితముగా యుండురు"

(చశ్మ మారిఫత్ పుట 279)

మనము వివాహము సందర్భమున ప్రాపంచికుల తళుకు బెళుకులను విడిచి చూచినచో ఇస్లాం ఈ బంధుత్వమునకు ప్రత్యేక ప్రాధాన్యతనిచ్చినదని తెలియును. ఈ బంధుత్వమునకు కొన్ని విశిష్ట ఉద్దేశములు గలవు. ఈ ఉద్దేశములను పూర్తి చేయుటకు మనపై విధించబడిన విధులను మనసా వాచా నేరవేర్చుట తప్పనిసరి. ఇందుకు వివాహములోని ప్రతి సమస్యలో మనము ఇస్లాం నిజమైన బోధనను దృష్టిలో వుంచుకొనుట అనివార్యము. ప్రపంచ ఆచారములను చూడక మనము అల్లాహ్‌ను దృష్టిలో వుంచుకొని ప్రతి పని చేయవలెను. వివాహము ఒక ప్రాపంచిక ఆచారము మాత్రమే కాదు, అల్లాహ్ ఒక ఆదేశమని, దీనిని మనము పూర్తి చేయవలెనని అర్థము చేసుకొనుట అనివార్యము.

ఈ కాలములో అల్లాహ్ తఆలా అనుమతితో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అహ్మదియ్య జమాఅత్‌ను స్థాపించి, విశ్వాసుల జమాఅత్ అవసరాలను దృష్టిలో వుంచుకొని వివాహము విషయములో జమాఅత్ సభ్యుల పిల్లల వివాహములు సులభంగా అగుటకు తగిన ఏర్పాట్లు చేసిరి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ విషయము గురించి ఒక కరపత్రములో ఇట్లు ప్రకటించిరి.

"అల్లాహ్ తఆలా దయ, కృప, అతని గొప్ప మహిమల వలన జమాఅత్ సంఖ్యలో చాలా అభివృద్ధి జరుగుతుంది. ఇప్పుడు వేల వరకు చేరినది. త్వరలోనే లక్షలకు చేరును. (ఇప్పుడు అల్లాహ్ తఆలా కృపానుసారము కోట్ల వరకు చేరినది.) కనుక పరస్పర ఐక్యతను పెంచుటకు, బంధు మిత్రుల దుష్ప్రభావము నుండి వారిని రక్షించుటకు మన బాలికల, బాలుర వివాహము గురించి ఒక మంచి ఏర్పాటు చేయుట ఉత్తమమని తెలుస్తున్నది. వ్యతిరేక మౌల్వీలతో ప్రభావితమై అసూయ, శత్రుత్వము, లోభితనము, ద్వేషములో తీవ్ర స్థాయికి చేరిన వారు పశ్చాత్తాప పడి మన సంస్థలో చేరనంత వరకు వారితో మన జమాఅత్ క్రొత్త వివాహ సంబంధములు కుదుర్చుకొనుట అసంభవమని రుజువైనది. నగదులో, ధనములో, విద్యలో, ప్రాధాన్యతలో, వంశములో, పుణ్యములో, దైవభీతిలో ముందంజవేయు వారు ఈ జమాఅత్‌లో చాలా మంది వున్నారు. ఇస్లాంలోని ప్రతి జాతీయులు ఈ జమాఅత్‌లో వున్నారు. ఇటువంటి స్థితిలో మమ్ములను అవిశ్వాసులని ప్రకటించే లేదా మా పేరు దజ్జాల్ అని పెట్టుతారు. లేదా వారు స్వయముగా చేయకున్నా అటువంటి వారిని ప్రోత్సహిస్తున్న లేదా అనుసరిస్తున్న ప్రజలతో మన జమాఅత్ క్రొత్త బంధము ఏర్పరచుకోవలసిన అవసరమేమి లేదు.

ఇటువంటి వ్యక్తులను వీడని వారు మన జమాఅత్‌లో చేరుటకు యోగ్యులు కారని గుర్తుంచుకోవలెను. పవిత్రత, సత్యము కొరకు ఒక సోదరుడు సోదరున్ని వీడనంత వరకు, ఒక కుమారుడు తండ్రి నుండి దూరము కానంత వరకు మాలో పరిగణించబడలేదు.

కనుక విధేయుడు ఈ నియమములను పాటించుట అనివార్యమని జమాఅత్ మొత్తం శ్రద్ధతో వినవలెను. ఇందుకు నేను ఒక ఏర్పాటు చేసినాను. అనగా ఇక ముందు నా చేతిలో ప్రత్యేకంగా రహస్యముగా, గుప్తముగా ఒక పుస్తకము యుండును. ఇందులో జమాఅత్ అమ్మాయిల, అబ్బాయిల పేర్లు వ్రాసి యుండును. ఒక అమ్మాయి తల్లిదండ్రులు తమ బంధువులలో ఈ నియమములు గల అనగా మన జమాఅత్‌లో చేరి, సద్గుణములు, నమ్మకస్తుడైన అబ్బాయిని పొందనిచో, ఇలాగే ఇటువంటి అమ్మాయిని పొందనిచో మేము ఈ జమాఅత్‌లో సంబంధము వెతుకుటకు మాకు అనుమతించుట అనివార్యమగును. మేము తల్లిదండ్రుల నిజమైన సానుభూతి పరులు, సహాయకుల వలె అన్వేషింతుమని ప్రతి ఒక్కరు నమ్మకముంచుకోవలెను. సాధ్యమైనంత వరకు అసవరమున్న వారి స్వజాతీయులలో నుండే అమ్మాయి, అబ్బాయిని వెతుకుతాము. ఇలా కానిచో సాధారణముగా పరస్పరం బంధుత్వములు నెరిపేవారి జాతిలో చేయుదుము. అన్నిటి కంటే ముఖ్యముగా అబ్బాయి, అమ్మాయి ప్రవర్తనలు మంచిగా యుండి గుణవంతులై యుండాలని కృషి చేయబడును. ఈ పుస్తకము గుప్తముగా వుంచబడును. సమయానుకూలంగా ఎదురయ్యే స్థితిగతులు తెలుపబడును. ఏ అబ్బాయి లేదా అమ్మాయి ప్రతిభ, సద్గుణము నిరూపితము కానంత వరకు వారి గురించి ఎటువంటి అభిప్రాయము బహిర్గతము కానివ్వము. కనుక ఒక పుస్తకములో పొందుపరచుటకు మన విన్నములు తప్పక తమ పిల్లల పేర్లను వయసు, జాతితో సహా మాకు పంపవలెను".

(మజ్మూఅ ఇష్తిహారాత్ సంపుటి 3 పుట 50,51)

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ ప్రకటన ప్రకారము అల్లాహ్ తఆలా శుభముతో వివాహ సంబంధముల విభాగము కేంద్రములో ఏర్పడడంతో పాటు ప్రపంచమంతటా కూడ ఏర్పడినది. కొందరు వ్యక్తిగతంగా కూడ ఆసక్తి చూపుతారు. జమాఅత్ ద్వారా వారికి కూడ ఈ పని అప్పగించబడినది. అల్లాహ్ తఆలా కృపానుసారము ఈ వివాహ సంబంధముల విభాగము ద్వార కూడ సంబంధములు ఏర్పడుచున్నవి.

నా ప్రియమైన సోదరీమణులు, బాలికలారా! వివాహము గురించి ఇస్లాం సూచించిన నియమములు, అందించిన అందమైన, సంపూర్ణ బోధనలు ఏ మతములో ఇంతటి అందమైన, సంపూర్ణ బోధనలు మనకు లభించవు. వివాహ సంబంధముల గురించి ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశములు గలవు. ఆ ఆదేశమును ముస్లిం సమాజము పూర్తిగా హృదయపూర్వకముగా పాటించినచో ఇస్లామీయ సమాజము స్వర్గమునకు దర్పణమగును.

వివాహము గురించి భవిష్యత్తులో ఏర్పడే కష్టముల నివారణ కొరకు అల్లాహ్ తఆలా తగిన బోధనలను ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు ప్రసాదించెను. అల్ బఖరహ్ అధ్యాయములోని 222వ సూక్తిని నేను పఠించినాను. వివాహ సంబంధముల గురించి ఎదురయ్యే కష్టములకు పరిష్కారము చూపుచు విశ్వాసులను అల్లాహ్ తఆలా ఇట్లు ఆదేశించెను. అన్యారాధకులైన స్త్రీలు, అన్యారాధకులైన పురుషులను వివాహమాడక విశ్వాస స్త్రీలు, పురుషులను వివాహమాడుము. ఇందుకు విశ్వాస స్త్రీ, పురుష బానిసలను వివాహమాడవలసి వచ్చినను ఫరవాలేదు. అన్నూర్ అధ్యాయములోని 33వ సూక్తిలో కూడ అల్లాహ్ తఆలా ముస్లిమేతరుల దురాచారములను ఖండించుచు ఇట్లు నుడివెను. వితంతువులైన స్త్రీలకు వివాహములు చేయించుము. సమాజము పవిత్రత వైపు తీసుకెళ్లుటకు ఇది ప్రయోజనకరమగును.

అసలు ఉద్దేశము ధర్మబద్ధత అని అల్లాహ్ తఆలా ఆదేశించెను. ఒక బానిస విశ్వాసి లేదా విశ్వాసురాలితో వివాహము చేసుకొన్నచో లభించినను లేదా విశ్వాసురాలైన వితంతువును వివాహమాడినను అది లభించవచ్చును. అందుకే ప్రపంచ నాయకులు ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లు నుడివిరి.

ఒక స్త్రీతో వివాహము చేసుకొనుటకు నాలుగు కారణములు కావచ్చును. ఆమె ధనము వలన లేదా ఆమె వంశము వలన లేదా ఆమె సౌందర్యము వలన లేదా ఆమె ధార్మికత వలన. కాని నీవు ధార్మికత గల మహిళకు ప్రాధాన్యతనివ్వుము.

(బుఖారి కితాబున్నికాహ్)

గౌ॥ పాఠకులారా! మన ఏ అహ్మదీ కుటుంబములలో వివాహ సంబంధములు కుదుర్చుకునేటప్పుడు ధర్మమునకు బదులు ప్రాపంచిక అసత్య ప్రమాణాలకు, అహంకారములకు ప్రాధాన్యతనిచ్చే వారు ఈ సూక్తుల పట్ల చాలా గ్రహించి, వాటిని పాటించవలసిన అవసరమెంతైనా గలదు. గౌ॥ అనుచరులు ఏ విధముగా దైవాదేశములు, హజ్రత్ అఖ్దస్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశముల వెలుగులో స్వతంత్ర పురుషులు, మహిళలను వదిలి బానిస పురుషులు, స్త్రీలను స్వీకరించినారో గుర్తుంచుకోవలసిన అవసరమున్నది. ఎలా కన్య అన్యారాధ మహిళలను వీడి వితంతువులకు ప్రాధాన్యతనిచ్చిరి. దీని ఫలితముగా ఆరంభ కాలములో ముస్లిముల వివాహ సంబంధముల సమస్యలు పరిష్కారము కావడంతో పాటు ముస్లిములు స్వర్గమునకు ప్రతిరూపమైన కుటుంబములకు పునాది వేసిరి. స్వర్గముల సుగంధములను ప్రపంచమంతటా వ్యాపింపజేయుచు పోయిరి.

మరో ప్రియమన హదీసు గలదు. హజ్రత్ నబీ కరీం సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరని హజ్రత్ అబూహాతిమ్ రజి తెలిపిరి. మీ వద్దకు ఎవరైనా వివాహ సంబంధము తీసుకొని వచ్చినప్పుడు అతని ధర్మబద్ధత, సద్గుణములు మీకు ఇష్టమున్నచో సంబంధము కుదుర్చుకొనుము. ఇలా చేయనిచో ప్రపంచములో కుట్ర, పీడనము ఏర్పడును. ప్రశ్నించు వ్యక్తి మరల ప్రశ్నించదలచెను. కాని వారు సల్లల్లాహు అలైహి వసల్లం మూడు సార్లు దీనినే తెలిపిరి. అనగా మీ వద్దకు ఎవరైనా వివాహ సంబంధము తీసుకొని వచ్చినప్పుడు అతని ధర్మబద్ధత, సద్గుణములు మీకు ఇష్టమున్నచో సంబంధము కుదుర్చుకొనువము ఇలా చేయనిచో ప్రపంచములో కుట్ర, పీడనము ఏర్పడును. (తిర్మిజి కితాబున్నికాహ్)

సయ్యిద్నా హజ్రత్ అఖ్దస్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం ఈ పవిత్ర వచనములను వివరించుచు సయ్యిద్నా హజ్రత్ అమీరుల్ మూమినీన్ అయ్యదహుల్లాహు తఆలా ఇట్లు ఉపదేశించిరి.

"ధార్మికుడైన అబ్బాయితో సంబంధము కుదుర్చుకొనుము, ఎందుకనగా ఆర్థిక బలహీనత యున్నను ధర్మముపై స్థిరముగా యున్నచో అల్లాహ్ తఆలా ఆర్థిక స్థితిని మెరుగుపరుచునని అల్లాహ్ తఆలా వాగ్దానము చేసినాడని వారు సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశించిరి. అందుకే అమ్మాయిలకు సంబంధములు వచ్చినప్పుడు ఎక్కువ తాత్సారము చేయకూడదు. ధార్మికత గురించి సంతృప్తి చెందినచో వివాహము చేయవలెను. ఇదే విధముగా అమ్మాయితో సంబంధము కుదుర్చుకుంటున్న సమయమున బాహ్య, ప్రాపంచిక స్థితిని చూడకుము, ఆమె స్థాయి అంతస్తును చూడక ఆమెలో పుణ్యము ఎంత మేరకున్నదో చూడుమని అబ్బాయిలను ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశించిరి".

సయ్యద్నా హుజూరె అన్వర్ ఇంకను ఇట్లనిరి.

"ఇటు వైపు ప్రతి ఒక్కరు శ్రద్ధ చూపవలెను. ఇప్పుడీ ఫిర్యాదులు చాలా ఎక్కువైనవి. అనగా అమ్మాయి గుణవంతురాలు, మంచిది, సత్ప్రవర్తన గలది, చదువుకున్నది, జమాఅత్ సేవా కార్యములలో కూడ పాల్గొంటున్నది. కాని అందం కొంచెం తక్కువున్నది లేదా ఎత్తు ఆమెను చూచేవారి ప్రమాణము మేరకు లేదు. కనుక మంది వస్తారు, చూసి వెళ్ళిపోతారు.... ఈ విషయము వైపు ఇంతకు ముందు కూడ నేను సూచించినాను. చిత్రము, మిగతా విషయముల ద్వార కూడ అందము, ఎత్తు తెలిసిపోవును. కనుక ఇంటికి వెళ్లి అమ్మాయిలను చూచి వారిని ఇబ్బంది పెట్టవలసిన అవసరమేమున్నది. అందుకే ఈ విషయములను పరిగణించక ధార్మికతను చూడుమని అల్లాహ్ తఆలా ఆదేశము గలదు. అందుకే ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. తమ సంతానమును రక్షించదలచినచో ధార్మికతను చూడుము. అమ్మాయిల ధార్మికతను పరిగణించినచో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం దుఆలకు కూడ వారసులగుదురు. తమ సంతానమును కూడ ధర్మమును పాటించుచున్నట్లు చూడగలరు.... కొందరు సంబంధము వెతుకుతున్నప్పుడు బలిదానమునకు మేకను వెతికినట్లు అమ్మాయిని మరీ పరీక్షించి చూస్తారు. వివాహము ఒక ఒప్పందము. ఒకరి త్యాగమును వివాహమనరు, ఇది ఎటువంటి బంధనమనగా ఇరువురు పరస్పరం చేసుకునే త్యాగమునందురు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లు ఉపదేశించినట్లు హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ అమర్ రజి ఉల్లేఖించిరి. ప్రపంచ జీవితమునకు అవసరమున్న వస్తువు. గుణవంతురాలైన స్త్రీ కంటే గొప్ప జీవిత సామాగ్రి ఏమియును లేదు".

(ఇబ్నె మాజ, అబ్వాబున్నికాహ్ బాబ్ అఫ్జలున్నిసా)

"ప్రతి వస్తువును ప్రాపంచిక కోణముతో పరిశీలించే వారీ హదీసును గమనించవలెను. గుణవంతురాలైన స్త్రీ కంటే ప్రాపంచిక వస్తువుల మీ జీవితములో లేదు. గుణవంతురాలు మీ గృహమును రక్షించును, మీ సంతానమును కూడ గొప్పగా తీర్చిదిద్దును. ఫలితముగా మీరు ధార్మిక, ప్రాపంచిక ప్రయోజనములను పొందువారగుదురు".

పాఠకులారా! వివాహము సందర్భమున ప్రాపంచికుల ఆడంబరములను వీడి చూచినచో ఈ బంధమునకు ఇస్లాం ప్రత్యేక ప్రాముఖ్యతనిచ్చునని తెలియును. ఈ బంధము కొన్ని ప్రత్యేక ఉద్దేశములు కలిగియున్నది. ఈ ఉద్దేశములను పూర్తి చేయుటకు వివాహములోని ప్రతి సమస్యలో ఇస్లాం నిజమైన బోధనను దృష్టిలో యుంచుకొనుట తప్పనిసరి. ప్రాపంచిక ఆచారములను చూడక మనము ప్రతి కార్యమును అల్లాహ్ తఆలాను దృష్టిలో యుంచుకొని చేయవలెను. వివాహము ప్రాపంచిక ఒక ఆచారము మాత్రమే కాదు. ఒక దైవాదేశమని పాటించు విషయమును తప్పక అర్థము చేసుకోవలెను. ఈ విషయమును హజ్రత్ ముస్లిహ్ రజి. ఎంతో ఆసక్తికరంగా తెలుపుచు ఇట్లనిరి.

"వాస్తవముగా ప్రజలు ఉద్దేశరహితముగా పని చేయుటకు అలవాటు పడిపోయినారు. ఇలా తుదకు దుష్ప్రభావము ఏర్పడును. ఉద్దేశమును గమనించుచు ప్రతి పని చేసినచో ఎలాంటి నష్టము సంభవించదు. ఒక వ్యక్తి పని చేయుటకు ఇంటి నుండి బయలు దేరినప్పుడు అతను మార్గమధ్యములో ఆగక ఆ కార్యమును పూర్తి చేయును. కాని ఉద్దేశము నిర్ణయించుకొనని వ్యక్తి దారిలో నడుచుచుండగా ఎవరు ఎటు తీసుకెళ్లినా అటే వెళ్లిపోవును. వివాహముదీ ఇదే పరిస్థితి. దీని లక్ష్యములు, ఉద్దేశములను ప్రజలు అర్థము చేసుకోరు. వివాహమునకు ఇస్లాం చాలా గొప్ప ఉద్దేశములను నిర్ణయించెను. ఉత్తీర్ణులయ్యే విద్యార్థులు ఏదో ఒక ప్రశ్నకు సమాధానము రాయనిచో ఆందోళనకు గురికారు. ఉత్తీర్ణులు కావాలనే ఉద్దేశము లేని విద్యార్థులు ఒక్క ప్రశ్నకు సమాధానము రాకున్నా పరీక్ష గదిని విడిచి బయటకు వస్తారు".

(ఖుత్బా నికాహ్ 6 జనవరి 1922)

సయ్యద్నా హజ్రత్ ముస్లిహ్ రజి. ఇంకను ఇట్లనిరి.

"బాహ్యరూపంలో వివాహము చాలా సాధారణమైన విషయముగా భావించబడును. కాని వాస్తవానికి ఇది మానవ జాతి మనుగడకు ఉపయోగపడును. ఇందుకు స్త్రీ పురుషులు కలుస్తారు. ఈ లక్ష్యమును చేరుటకు వివాహము జరుగును. ఇది ఎంత ముఖ్యమైన సమస్య అనగా అల్లాహ్ తఆలా సంబంధము తరువాత రెండవ నంబరున దీనిని పూర్తి చేయుట, దీనిని రక్షించుటయే. శాసనము దీనికి ఇంతో ప్రాధాన్యతనిచ్చెను. కాని చాలా మంది దీని ప్రాముఖ్యతను అర్థము చేసుకోరు. ఇందులో యున్న లాభములను పొందరు. వారి సామెత ఒక అమాయక బాలుని వలె గలదు. అతనికి ఒక సుందరమైన వజ్రము ఇచ్చినచో, అతనికి దాని విలువ తెలియనందున దానిని ఒక్క రూపాయికి కూడ ఇచ్చి వేయుటకు సిద్ధమగును. కాని అతనికి తెలిసినచో 10 వేల రూ॥లు ఇచ్చినను ఇవ్వడు. కనుక మన జమాఅత్ సభ్యులు వివాహ భావమును అర్థము చేసుకొని, పూర్తి చేయుటకు ప్రయత్నించవలెను. వివాహము మానవజాతి మనుగడకు ఉపయోగపడును".

(ఖుత్బా నికాహ్ 10 డిసంబర్ 1921)

ప్రియమైన సోదరీమణులారా! ప్రగతి చెందిన నేటి కాలములో ఒక వైపు ప్రపంచ అభివృద్ధి అనగా ఫోన్, ఇంటర్నెట్, సోషల్ మీడియా ప్రపంచమును ఒక గ్లోబల్ విలేజ్‌గా మార్చి వేయగా రెండవ వైపు ఇతరులతో పాటు అహ్మదియ్య సమాజములో కూడ వివాహ సంబంధముల విషయములో పలు లోపాలు ఏర్పడినవి. వీటిని మనము పూర్తిగా నిరాకరించలేము. నేడు మనమందరము కలిసి ఈ లోపాలను దూరము చేయుటకు ప్రయత్నించనిచో రాబోవు తరాలు అహ్మదియ్యత్ నుండి చాలా దూరము వెళ్లిపోవును. విశ్వాస పురుషుడు విశ్వాస స్త్రీతోనే వివాహము చేసుకోవాలని, విశ్వాస స్త్రీ విశ్వాస పురుషున్నే వివాహమాడాలని పవిత్ర ఖుర్‌ఆన్ స్పష్టముగా ఆదేశించెను. ఇందుకే ఏ అహ్మదీ అమ్మాయి ముస్లిమేతరునితో లేదా అహ్మదియేతరునితో వివాహము చేసుకొను ఆలోచన కూడ తన మనసులో రానివ్వకూడదు. అమ్మాయి కుటుంబీకులు లేదా బంధవుల తరపున ఈ విషయములో ఏదైనా ఒత్తిడి చేయబడుచున్నచో ఆ అమ్మాయి ధార్మిక బాధ్యత మేరకు జమాఅత్ వ్యవస్థను సంప్రదించవలెను. అల్లాహ్ తఆలా దయానుసారము అహ్మదియ్య ఖిలాఫత్ శుభముతో జమాఅత్‌లో వివాహ సంబంధముల గట్టి వ్యవస్థ గలదు. దీని ఆధ్వర్యములో వివాహ సమస్యలు ఎంతో అద్భుతంగా పరిష్కరించబడుతాయి.

దీని గురించి హదీసులో ఒక సంఘటన గలదు. "హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ అబ్బాస్ రజి ఇట్లు తెలిపిరి. ఒక స్త్రీ భర్త చనిపోయెను. అతని ద్వారా ఆమెకు ఒక బాలుడు కూడ జన్మించెను. ఆ బాలుని చిన్నాన ఆ స్త్రీ తండ్రితో ఆమెను వివాహమాడుతానని అడిగెను. స్త్రీ కూడ ఒప్పుకొనెను. కాని ఆ స్త్రీ తండ్రి ఆమె ఇష్టమునకు వ్యతిరేకంగా మరో సంబంధము కుదుర్చెను. అప్పుడు ఆ స్త్రీ హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం సేవలో హాజరై ఫిర్యాదు చేసెను. హుజూర్ ఆమె తండ్రిని పిలిచి ప్రశ్నించెను. ఆమె తండ్రి ఆమె మరిది కంటే మెరుగైన వ్యక్తితో ఆమె సంబంధము ఏర్పాటు చేసినానని అనెను. తండ్రి కుదిర్చిన సంబంధమును రద్దు చేసి హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆ బాలుని చిన్నానతో అనగా ఆ స్త్రీ మరిదితో ఆమె వివాహము చేయించిరి".

(ముస్నద్ ఇమాముల్ ఆజమ్-కితాబున్నికాహ్)

ఈ విషయము ద్వారా పవిత్ర ఖుర్‌ఆన్ బోధనలను సదా దృష్టియందుంచుకొనుట తల్లుల, అమ్మాయిల కర్తవ్యము. అల్లాహ్ తఆలా మనందరిని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సమాజములో పుట్టించినందున ఈ విషయమును సదా గుర్తుంచుకొనుము. ఈ కాలపు ఇమామ్ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను విశ్వసించే అనుగ్రహము కల్పించి అల్లాహ్ తఆలా మనపై ఉపకారము కూడ చేసెను. కనుక మన ప్రియతమ నాయకులు హజ్రత్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం భవిష్యవాణీల ప్రకారము అవతరించిన హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంనకు వ్యతిరేకుల కుటుంబములలో మన వివాహములు జరుగుటను మనమెలా సహించగలము. ఈ బోధనలను ఎల్లప్పుడు గుర్తుంచుకొనుట మనలోని ప్రతి ఒక్క అహ్మదీ తల్లి బాధ్యత. ఈ బోధనల ప్రకారము వివాహమాడుటకు ప్రయత్నించు కర్తవ్యము ప్రతి అహ్మది అమ్మాయిపై గలదు.

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మునినీన్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లనిరి.

"నికాహ్, వివాహము ఒక ప్రాపంచిక అవసరమును పూర్తి చేయడమే గాక ఒక ధార్మిక అవసరము కూడ. బాలుడు బాలిక తమ సంబంధమును ఏర్పరచుకున్నప్పుడు పవిత్ర ఖుర్‌ఆన్ ఆదేశముల నుండి ఆం హజ్రత్ సల్లల్లాహు

అలైహి వసల్లం వారికిచ్చిన ఆదేశములలో పదే పదే దైవ భీతిని అనుసరించుము, దైవ భీతిని అనుసరించుమని గలదు. కనుక ఇదొక ప్రాపంచిక ఉద్దేశమే కాదు, ఇందులో ఒక ప్రత్యేక ఉద్దేశము గలదు. అది దైవ భీతిని పాటించుచు అల్లాహ్ తఆలా అభీష్టమునకు కూడ కారణమగును. భావి తరాలను కూడ ధర్మము వైపునకు ఆకర్షించును. అల్లాహ్ తఆలా అభీష్టము పొందుటకు సూచించును.

సంబంధములు దైవ భీతితో కొనసాగునని ప్రతి బాలుడు, బాలిక గుర్తుంచుకోవలెను. ఒకరు మరొకరి మనోభావాలలను గౌరవించుటయే దైవభీతి. పరస్పర బంధువుల మనోభావాలను గౌరవించగలరు. సత్యమును పాటించుము. తమ సంతానము పట్ల కూడ ఈ విషయమును దృష్టి యందుంచుకొనుము. మనము సత్కార్యములపై నిలిచినచో, అల్లాహ్ తఆలా అభీష్టము పొందువారైనచో పరలోకములో ఈ ప్రపంచ పుణ్యములే మనకు ఉపయోగపడును".

(ఖుత్బా నికాహ్ 9 ఫిబ్రవరి 2014)

వివాహ సంబంధముల గురించి ప్రాథమిక విషయములను సూత్రపాయంగా అల్లాహ్ తఆలా పవిత్ర ఖుర్ఆన్‌లో ప్రస్తావించెను. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వివాహ సందర్భమున నిర్వహించబడు వివిధ దురాచారముల పట్ల ముస్లిం సమాజమునకు గొప్పగా మార్గదర్శనము చేసిరి. దీని ఉదాహరణ మరెక్కడా లభించదు. వివాహ పద్ధతి, ఈ సంతోషకర సందర్భమున బాలుడు, బాలిక తరపున చేయబడు ఆచారముల గురించి ఇక్కడ చర్చించుకోవలసిన అవసరమున్నది.

పాఠకులారా! వివాహ సమస్యల గురించి వివాహము కుదిరిందనుటకు నిశ్చితార్థం ఒక గుర్తు. దీని గురించి ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం హదీసిట్లు గలదు. ఆంహుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లు ఉపదేశించిరని హజ్రత్ ఇబ్నె ఉమర్ రజి ఉల్లేఖించిరి. మీలో ఎవరు కూడ తమ సోదరుని వ్యాపారము మీద వ్యాపారము చేయకూడదు. ఒక మహిళకు ఎవరైనా వివాహ సందేశము పంపగా ఆ మహిళ అంగీకరించిన తరువాత మీలో నుండి మరెవ్వరు ఆమెకు వివాహ సందేశము పంపకూడదు".

(జామి తిర్మిజి అబ్వాబుల్ బుయూ)

ఇదే విధముగా మరో హదీసు ప్రకారము హజ్రత్ ముఘీరహ్ రజి ఇట్లు తెలిపిరి. వారొక చోట వివాహ సంబంధము కొరకు సందేశము పంపగా ఆ అమ్మాయిని ఒక సారి చూసుకో. ఎందుకనగా ఇలా చూడడంతో ఆమెకు నీకు మధ్య ఏకాభిప్రాయము, ప్రేమానురాగము పెరిగే అవకాశముందునని వారు సల్లల్లాహు అలైహి వసల్లం సూచించిరి.

(తిర్మిజి కితాబున్నికాహ్)

సయ్యద్నా హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లనిరి.

"ఈ అనుమతిని కూడ సమాజములో నేడు ప్రజలు తప్పుడు విధముగా అర్థము చేసుకున్నారు. దీని అర్థములో ఎప్పటికి విడిగా కూర్చొనుట, విడిగా విహారము చేయుట, వేరే నగరములకు వెల్లడంలో అభ్యంతరమేమి లేదని భావించినారు. గృహములలో కూడ గంటల కొద్ది విడిగా కూర్చోవడం భావ్యము కాదు. దీని భావమేమనగా ఎదురెదురుగా వచ్చి ముఖము చూచినచో ఒకరు మరొకరిని అర్థము చేసుకొనుటలో సౌలభ్యము ఏర్పడును. మాట్లాడుచున్నప్పుడు కొన్ని చర్యలు తెలిసిపోవును. నేడు కటుంబీకులతో కలిసి కూర్చొని భుజించుటలో కూడ ఎలాంటి అభ్యంతరము లేదు. భుజించు సమయమున కూడ ఇరువురి చాలా చర్యలు, అలవాట్లు బహిర్గతమగును. ఇష్టము లేని ఏదైనా విషయమున్నచో తరువాత వివాదములు జరిగే కంటే ముందే తెలిసిపోవడం మంచిది. మంచి విషయములైనచో ఏకాభిప్రాయము, ప్రేమానురాగము ఈ బంధమును లేదా వివాహ సంబంధమును మరింత బలపరచును. ఇస్లాం బోధన ఒక నిర్దిష్టమైన బోధన. ఎలాంటి అతి తక్కువ లేదా మితిమీరి లేదు. దీనినే పాటించవలెను. దీనితోనే సమాజములో శాంతి ఏర్పడును. సమాజ పీడనములు దూరమగును".

(ఖుత్బాతె మస్రూర్ సంపుటి 2 పుట 934,935)

ఇదే విధముగా వివాహ సందర్భమున ఆనందము వ్యక్తము కావలెను. కనుక ఈ సందర్భమున మంచి పవిత్రమైన పద్యములు పాడవచ్చును. దీని గురించి ఒక హదీసు గలదు. హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ అబ్బాస్ రజి ఇట్లు తెలిపిరి. హజ్రత్ ఆయిషా రజి తమ అన్సార్ బంధువులలోని ఒకరి వివాహము జరిపించిరి. అక్కడికి ఆంహుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం కూడ వచ్చిరి. మీరు వధువును సాగనంపినారా అని వారు సల్లల్లాహు అలైహి వసల్లం అడిగిరి. ఇంకా పంపలేదని హజ్రత్ ఆయిషా రజి బదులిచ్చిరి. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. అన్సార్ ప్రజలు పాటలను ఇష్టపడతారు. మీరు వధువుతో ఒక వ్యక్తిని పంపినచో బాగుండును. అతడు మేము మీ వద్దకు వచ్చినాము, అల్లాహ్ మిమ్ములను సుఖ సంతోషాలతో వుంచుగాక అని పాడి చెప్పును.

ఇదే విధముగా వివాహ మహోత్సవము సందర్భమున మన సమాజములో గోరింటాకు ఆచారము నిర్వహించబడును. దీని గురించి హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లనిరి.

"దీనికి కూడ చాలా ప్రాముఖ్యత ఇవ్వబడుచున్నది. ఈ సందర్భమున విందులు ఇవ్వబడును. కార్డులు ముద్రించబడును. వేదికలు అలంకరించబడును. ఇంతే కాక చాలా రోజుల వరకు విందులు జరుగును. వివాహము కంటే ముందే ప్రారంభమగును. ... నేడు ఇన్ని రకాల నిన్న ఇన్ని రకాల వంటకాలు చేసినారని చర్చ జగురును. ... అహ్మదియేతరులు వీటిని చేస్తూనే యున్నారు. ఇప్పుడు కొందరు అహ్మదీయుల గృహములలో కూడ చాలా అధికముగా ఈ పనికిమాలని, అర్థరహిత ఆచారములను పాటించుచున్నారు లేదా కొన్ని కుటుంబములు ఇందులో పాల్గొంటున్నవి. ... గోరింటాకు సందర్భమున అవసరాన్ని మించి ఖర్చు చేయుట లేదా పెద్ద పెద్ద విందులు మనము చేయకూడదని నేనింతకు ముందు కూడ సూచించినాను. ... ఈ పనికిమాలిన, అర్థరహిత ఆచారములను అనుసరించకుము, వీటికి ముగింపు పలకండని నేనిప్పుడు స్పష్టముగా తెలుపుచున్నాను".

(ఖుత్బా జుమా 15 జనవరి 2010)

వివాహము గురించి ఇంకా సయ్యద్నా హుజూరె అన్వర్ ఇట్లు తెలిపిరి.

"వివాహ వేడుక కూడ ధర్మములోని ఒక భాగమే. అందుకే మీరు వివాహము చేసుకొనుటకు ఆలోచించినప్పుడు ధార్మికత ఎక్కువ యున్న అమ్మాయి, సంబంధమునకు అధిక ప్రాధాన్యత నివ్వమని ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తెలిపిరి. కనుక వివాహము ఆనందమును వ్యక్తపరచుట, ఇది మా స్వంత కార్యమని అనుట పొరపాటగును. ... నేనింతకు ముందు చెప్పినట్లు ప్రపంచమును పూర్తిగా వీడి ఒక మూలకు కూర్చొమ్మని ఇస్లాం చెప్పలేదను విషయము సరియైనదే. కాని ప్రపంచములో నిమగ్నమై ధర్మమును పూర్తిగా మరచిపొమ్మని కూడ ఇస్లాం చెప్పలేదు. వివాహము కేవలం అల్లరి, అలంకరణ, ఆట పాటలు మాత్రమే అయినచో ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం నికాహ్ ఖుత్బాలో అల్లాహ్ తఆలా ప్రశంసతో మొదలై దైవ భీతిని అవలంభించవలెనని సూచించేవారు కాదు. వాస్తవానికి వివాహము గురించి ప్రతి ఉపదేశము, మార్గదర్శనమునకు పునాది దైవ భీతియే. మధ్యేమార్గమును అవలంభించుచు సక్రమమైన విషయములను ఇస్లాం అనుమతించినది. వాటి హద్దులోనే యుండవలెను. ఈ అనుమతితో అక్రమ లబ్ది పొందకూడదు. ధర్మములో పీడనము ఏర్పడే విధముగా హద్దులు దాటరాదు".

(మషఅలె రాహ్ సంపుటి 5 భాగము 3 పుట 152,153)

పాఠకులారా! నికాహ్ ప్రాముఖ్యత ఏమిటి ? దీని ఉద్దేశములేమిటి ? దీని గురించి పవిత్ర ఖుర్ఆన్, ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం, ఈ కాలములో హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం, వారి ఖలీఫాలు మనకు ఎటువంటి ఆదేశములిచ్చినారు. దీని గురించి నేను కొన్ని విషయములను సంక్షిప్తంగా ప్రస్తావించినాను. ఈ కాలములో వివాహము గురించి సమస్యల వలన సయ్యద్నా హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ వివాహము, దాని తరువాతి సమస్యల గురించి ఎంతో వివరంగా వివిధ సందర్భములలో జమాఅత్‌కు సూచనలు చేసినారు. నికాహ్, దాని తరువాత ఎదురయ్యే సమస్యల పరిష్కారము కొరకు వారు వివాహము కంటే ముందు వరుడు, వధువు ఇద్దరికి కౌన్సెలింగ్ చేసి వారికి దీని గురించి స్పష్టముగా మార్గదర్శనము చేయాలని ఉపదేశించినారు. హుజూరె అన్వర్ ఒక సందర్భమున ఇట్లనిరి.

"వివాహ ఉద్దేశమేమిటని కౌన్సెలింగ్ సమయమున తెలుపుము. దీని గురించి ఇస్లాం బోధన ఏమిటి ? మీ ఆలోచన ఏమిటి ? మీరెక్కడి నుండి వచ్చినారో తెలుపుము. ఏ వంశమునకు మీరు చెందినారు. మీ పెద్దలు ఎలాంటి త్యాగములు చేసినారు. అనంతరం అల్లాహ్ తఆలా తన శుభములతో వారిని ఎలా కరునించినాడు. కనుక ఇప్పుడు ప్రాపంచికమును అనుసరించకుము. ధర్మమును పాటించుట, తమ వంశపు పుణ్యములు, దైవభీతిని అనుసరించుచు వంశ గౌరవమును కాపాడుటయే అల్లాహ్ తఆలా శుభముల, వరముల కృతజ్ఞత అగును".

(నోట్స్ బరాయె కౌన్సెలింగ్ ఖబల్ అజ్ షాది పుట 23)

(రాబోవు సంచికలో )

EDITOR
SYED RASOOL NIYAZ
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: badartel001@gmail.com
website:www.akhbarbadarqadian.in
www.alislam.org/badr

REGISTERED WITH THE REGISTER OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817

The Weekly **BADAR** Qadian బదర్ వార పత్రిక ఖాదియాన్

Distt: Gurdaspur (Pb.) INDIA Qadian - 143516

POSTAL REG NO GDP-38/2017-2019, Vol. 2. Thursday, 27 JUL 2017 Issue No. 30

MANAGER
NAWAB AHMAD
Tel : +91-1872-224757
Mobile. : +91 94170-20616
e-mail:managerbadrqnd@gmail.com

ANNUAL SUBSCRIPTION:Rs.300/- (Per Issue: 6/- ) (WEIGHT: 20-50, grms / issue)

# వివాహ సంబంధములు గురించి పవిత్ర ఖుర్‌ఆన్, హదీసులు, హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం, గౌ॥ ఖలీఫాల ఉపదేశములు.

## ఉపన్యాసము : వార్షిక బహిరంగ సభ ఖాదియాన్,

**ఉపన్యాసకురాలు:** గౌ॥ షమీమ్ అఖ్తర్ గ్యాని, సదర్ లజ్న ఇమాఇల్లాహ్ భారత్ ఖాదియాన్

هُوَ الَّذِیْ خَلَقَكُمْ مِّنْ نَّفْسٍ وَّاحِدَةٍ وَّجَعَلَ مِنْهَا زَوْجَهَا لِيَسْكُنَ إِلَيْهَا.

అనగా : మిమ్ములను ఒక ప్రాణము నుండి పుట్టించిన వాడే అతడు. అతడు ఆమె వైపు ఆకర్శింపబడుటకు దాని నుండే అతని జతను సృష్టించెను అతడు.

(అల్ ఆరాఫ్:190)

ఇదే విధముగా అల్లాహ్ తఆలా పవిత్ర ఖుర్‌ఆన్‌లో మరో చోట ఇట్లు నుడివెను.

وَمِنْ آيَاتِهِ أَنْ خَلَقَ لَكُمْ مِّنْ أَنْفُسِكُمْ أَزْوَاجًا لِّتَسْكُنُوْا إِلَيْهَا وَجَعَلَ بَيْنَكُمْ مَّوَدَّةً وَّرَحْمَةً.

అనగా : మీరు తృప్తి పడుటకు వారి వైపు పోవలెనని అతడు మీ కొరకు మీలో నుండే మీ జతలను సృష్టించినది కూడ అతని సంకేతములలోనిది. అతడు మీ మధ్య ప్రేమానుగ్రహమును పుట్టించెను.

(అన్నూర్:22)

పాఠకులారా! షాది అను పదమునకు అర్థము ఆంనదము. వివాహ ఆలోచన తనలో సంతోషములు, ఆందములు కలిగిన వివిధ రంగులకు నిలయము. వివాహము ఒక పవిత్ర బాధ్యత కూడ జీవిత బండిని నడిపించుటకు వివాహము ఎంత ముఖ్యమైనది. అందుకే పిల్లలు జన్మించగానే తల్లిదండ్రులు వారి వివాహముల స్వప్నమలు చూస్తూ వుంటారు. వాస్తవముగా మానవుని వంశ పెరుగుదల, నిజమైన పోషణ పద్ధతి ఈ కర్తవ్యమును నెరవేర్చుటలోనే గలదు.

కాని చరిత్రను చూచినచో మనకు తెలియదేమనగా వివిధ కాలములలో అనాగరిక జాతులు ఈ ముఖ్యమైన కర్తవ్య ప్రాముఖ్యతను తగ్గించుటకు సాధ్యమైనంతగా కృషి చేసినవి. మానవత్వమును నాశనము చేయుటకు కారణమగు వివాహ పద్ధతలను జారీ చేసినవి. అందుకే ఇస్లాం వివాహము సమస్యలను చాలా వివరంగా పవిత్ర ఖుర్‌ఆన్‌లో ప్రస్తావించెను. పవిత్ర ఖుర్‌ఆన్‌లో ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ద్వారా ఈ ముఖ్యమైన కర్తవ్యమును నెరవేర్చుట గురించి ముస్లిం సమాజమునకే కాక మొత్తం మానవత్వానికి ఆదర్శవంతమైన, వివేకవంతమైన మహా గొప్ప బోధనలను నొసంగి అల్లాహ్ తఆలా ముస్లిం సమాజముపై పెద్ద ఉపకారము చేసెను. అల్లాహ్ తఆలా పవిత్ర ఖుర్‌ఆన్‌లో ఇట్లు నుడివెను.

(అల్‌బఖరహ్ : 222)

అనగా : విశ్వాసులగు వరకు విగ్రహారాధుకులైన స్త్రీలను వివాహమాడకుము. మీకు ఇష్టమైన విగ్రహారాధకులైన స్త్రీ కంటే, విశ్వాసి అయిన స్త్రీ మేలు.వితంతువుల వివాహము గురించి అల్లాహ్ తఆలా ఇట్లు ఆదేశించెను.

(అన్నూర్ : 33)

وَأَنْكِحُوا الْأَيَامٰى مِنْكُمْ وَالصَّالِحِيْنَ مِنْ عِبَادِكُمْ وَإِمَائِكُمْ إِنْ يَّكُوْنُوْا فُقَرَاءَ يُغْنِهِمُ اللّٰهُ مِنْ فَضْلِهٖ وَاللّٰهُ وَاسِعٌ عَلِيْمٌ.

అనగా మీ మధ్య నున్న వితంతువులకు వివాహము చేయించుము. మీ బానిస పురుషులు, స్త్రీలు మంచి నడవడి గల వారి వివాహములు కూడ చేయించుము. వారు బీదవారైనచో అల్లాహ్ వారిని తమ అనుగ్రహముతో ధనికులుగా చేయవచ్చును. అల్లాహ్ సర్వ వరప్రదాత, సర్వజ్ఞుడు.

ఈ రెండు సూక్తులలో అల్లాహ్ తఆలా వివాహ ప్రాథమిక సూత్రములను తెలిపెను. వీటిని పాటించినచో ప్రపంచములోని ప్రతి సమాజము శాంతి నిలయము కావచ్చును.

పవిత్ర ఖుర్‌ఆన్ ఈ సూక్తులతో మనకు వివాహ ప్రాముఖ్యత కూడ తెలియును. అందుకే ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లు ప్రకటించిరి. అన్నికాహు మిన్ సున్నతి అనగా వివాహము నా పద్ధతి. ఇదే విధముగా వివాహ విజ్ఞానమును ప్రస్తావించుచు వారిట్లు ఉపదేశించిరి. “ఓ నవయువకుల సమూహమా! మీలో వివాహము చేసుకొను స్థోమతి కలిగినవారు వివాహము చేసుకోవలెను. ఎందుకనగా కనులు క్రింద యుండుటకు, లైంగిక పవిత్రతకు ఇది కారణమగును. మీలో స్థోమతి లేని వారు ఉపవాసముండవలెను. ఇది వారికి రక్షణ కవచమగును” (బుఖారి, ముస్లిం)

పాఠకులారా! మానవ సమాజము ప్రారంభమైనప్పటి నుండి ఏదో ఒక రకంగా వివాహ భావము యున్నదను విషయము విధితమే. దీని వివిధ పద్ధతులు, రకాలు కనిపించును. వివాహము ఎందుకు చేసుకుంటారు, ఏ ఉద్దేశమును దృష్టిలో యుంచుకొని వివాహము చేసుకోవాలో అమ్మాయి, అబ్బాయి, అమ్మాయి తల్లిదండ్రులు, అబ్బాయి తల్లిదండ్రులు అర్థము చేసుకొనుట అనివార్యము. అసలు ఒక దాని ఉద్దేశము తెలియనప్పుడు దానిని సక్రమంగా ఉపయోగించలేడు. ప్రజల వద్ద ఎన్నో కాలముల నుండి ఎన్నో వస్తువులు యున్నవి. కాని అవి ఉపయోగములో లేకుండెను. ఎందుకనగా వాటి ఉపయోగం తెలియదు. ఎన్నో వస్తువుల గురించి మనకు తెలియదు. కానిప్పుడు ఆ వస్తువుల గురించి, వాటి లాభము తెలిసినందున ఆయా వస్తువుల ప్రాధాన్యత, ప్రాముఖ్యత మన దృష్టిలో పెరిగిపోయినది. ఇదే విధముగా వివాహ సమస్య గలదు. దీని గురించి కూడ మనకు తెలియనిచో మానవుడు దీని లాభములను పొందలేడు. కనుక వివాహ ఉద్దేశముల గురించి గ్రహించినచో తెలియునదేమనగా దైవభక్తి పొందుట, మనసు, సంతాన రక్షణ, ఆధ్యాత్మిక, ప్రాపంచిక విషయములలో మేలు, సహకారము పొందుటయే వివాహ ఉద్దేవము. ఈ ఉద్దేశమును ఇస్లాం అర్థము చేసుకున్నంతగా మరే మతము అర్థము చేసుకోలేదు. వివాహము గురించి ఇస్లాం బోధించిన విషయములు, ప్రపంచమునకు చూపిన అందమైన చిత్రము మరెక్కడా కనిపించదు. కాని కాలము గడుచుచున్న కొద్ది నేటి ప్రగతి చెందిన సమాజములో ఈ ముఖ్యమైన కర్తవ్యమును నెరవేర్చుట గురించి అనేక రకాల దురాచారములు, లోపములు పుట్టుకొచ్చుచున్నవి. దురదృష్టవశాత్తు ముస్లిం సమాజము పవిత్ర ఖుర్‌ఆన్ ఇతర బోధనలను విస్మరించినట్లే వివాహము గురించి గల పవిత్ర ఖుర్‌ఆన్ ఆదేశములను కూడ విస్మరించడం మొదలు పెట్టెను. తద్వారా సమాజములో అశాంతి పెరిగి కుటుంబముల సుఖము తగ్గినది. కాని అల్లాహ్ తఆలా మరో పెద్ద ఉపకారమేమనగా దేవుని ఆదేశములను ప్రపంచము విడిచిన ప్రతి కాలములో, భూమిపై అశాంతి, పీడనము వ్యాపించినప్పుడు అల్లాహ్ తఆలా తన ప్రవక్తల ద్వారా తన బోధనలను దృఢపరచును. ఈ కాలములో కూడ అల్లాహ్ తఆలా హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం ద్వారా ఇస్లాం మతమును దృఢపరచెను. ముస్లిం సమాజ సంస్కరణ కొరకు వారు దివారాత్రులు శ్రమించిరి. మానవ జీవితమును శాంతియుతంగా మార్చుటకు జీవితములోని ప్రతి విభాగము గురించి పవిత్ర ఖుర్‌ఆన్ బోధనల వెలుగులో మానవజాతికి మార్గదర్శనం చేసిరి. ఒక ఉదాహరణను వారు తమ ఆచరణతో చూపించిరి. వివాహము గురించి హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం ఇట్లనిరి.

( 9 వ పేజిలో చదువుము)

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of the Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz